6 . 02. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 242 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

### సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 వెలుతురు:**
గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం



## ప్రజాపాలన అందిస్తుంటే
# విషం చిమ్ముతున్నారు



- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు

**కరీంనగర్,ఫిబ్రవరి 5( వెలుతురు):**
ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో





## ప్రభుత్వం మనది, అధికారం మనది
# అభివృద్ధి చేసేది కూడా మనమే

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని నేనే
- ఏప్రిల్ నుంచి మరోవిడత ఇండ్ల మంజూరు ప్రారంభం
- కాంగ్రెస్ గెలుపే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం వెలుతురు ఫిబ్రవరి 05 :**
కొత్తగూడెం కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి చేసే సత్తా మన ప్రభుత్వానికి ఉందని, అధికారం మన దగ్గర ఉంటే ప్రత్యర్థులు ఎలా అభివృద్ధి చేయగలరని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి



## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ ,
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది,
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు ,
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు,
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోదీ,
- విపక్షాల నిరసనల...నినాదాలు..చివరకు వాకౌట్

## బీజేపీకి గెలిపించిన వెంటనే
# రూ.500 కోట్లు తెస్తా

- మినీ ట్యాంక్ పనులు పూర్తి చేయిస్తా
- హుజూరాబాద్ రూపురేఖలు మారుస్తా
- సీఎస్ఆర్, ఎంపీ లాడ్స్ నిధులతో సౌకర్యాలు కల్పిస్తా
- మా చొరవతోనే పంచాయతీలకు రూ.250 కోట్లు విడుదలైనయ్
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలకు వరదలా నిధులు తీసుకొస్తా
- హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిచ్చింది
- మున్సిపల్ పీఠం అప్పగించిన వెంటనే హుజూరాబాద్ లో స్టేడియం నిర్మించే బాధ్యత నాది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- హుజూరాబాద్ బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించిన కేంద్ర మంత్రి



**హుజూరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**
మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే రాష్ట్రానికి రూ.500 కోట్ల నిధులు తీసుకొస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలైనందున కేంద్రం తాజాగా రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తాను చొరవ తీసుకోవడంవల్లే నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. తమకు మోసపు మాటలు చెప్పడం చేతకాదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా దొంగ హామీలు ఇవ్వలేమని చెప్పారు. మాట ఇచ్చామంటే తప్పకుండా నెరవేర్చి తీరుతామని అన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే ఢిల్లీకి పోయి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్ పట్టణం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ లో మినీ స్టేడియం నిర్మాణం కోసం కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చినా కాంగ్రెస్

## పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్

కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం





## అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా

# రవీంద్రభారతిలో గౌడ బిడ్డలు సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘనంగా సన్మానం
# - ముఖ్యఅతిథిగా డా. రేఖ గౌడ్ బోయలపల్లి

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**

గురువారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షులు జైహింద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో, ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గౌడ బిడ్డలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. సుమారు రెండు వేల మందికి పైగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖ బోయలపల్లి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గౌడ బిడ్డలు ఇంత భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా గెలుపొందడం ఎంతో ఆనందం, గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. విజేతలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. “పల్లెతూర్లు దేశానికి పట్టుకొమ్మలు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో గౌడ బిడ్డలకు తగిన





గుర్తింపు లభిస్తోంది. బీసీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం నేడు తెలంగాణలో అధికారంలో ఉండి, బలహీన వర్గాలకు అనేక కీలక పదవులు, అవకాశాలు అందిస్తోంది. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయికి సమర్థంగా తీసుకెళ్లి, ప్రజలుప్రభుత్వం మధ్య వారధిగా నిలవాలి. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ న్యాయబద్ధమైన పరిపాలన అందించాలి” అని డా. రేఖ గారు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా గౌడ బిడ్డలు ఐక్యంగా ముందుకు సాగి, బలహీన వర్గాల నుంచి నిలబడే అభ్యర్థులను ఘనవిజయంతో గెలిపించాలంటూ ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ సన్మానం చేసే మహత్తర అవకాశం దక్కినందుకు తాను ఎంతో గర్వంగా భావిస్తున్నానని డాక్టర్ రేఖ బోయలపల్లి తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొని, గౌడ బిడ్డలతో ఆత్మీయంగా గడిపే అవకాశం కల్పించినందుకు సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షులు జైహింద్ గౌడ్ గారికి మరియు నిర్వాహకులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినిమా హీరో పంజాల జైహింద్ గౌడ్, బత్తిని రాజు గౌడ్, మల్లేశం గౌడ్, సర్పంచ్ లు గజ్జల ధనలక్ష్మి బాలరాజు గౌడ్, పాలకూరి రమాదేవి నర్సింహా గౌడ్, పొలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్, నకరకంటి మురళి గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, ఉపసర్పంచ్ లు గౌడ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నేతలు, యువజన విభాగ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

**హుస్నాబాద్,ఫిబ్రవరి5 వెలుతురు :**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

## అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 వెలుతురు:**

ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత దిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమీషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమీషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. దిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందించినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

## భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం



**అమరావతి,ఫిబ్రవరి 5వెలుతురు :**

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మొకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

### - పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం

**షిల్లాంగ్,ఫిబ్రవరి 5( వెలుతురు):**



మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలు మరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు(ఇల్గా÷నీబతినీని) సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఔఉ÷) నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ్' అనే పేరు వచ్చింది. ఇటీవల ఈ తవ్వకాలపై ఎన్జీటీ నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్దిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మనది, అధికారం మనది.. అభివృద్ధి చేసేది కూడా మనమే..

పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్షాన్ని విమర్శించారు. ప్రభుత్వం మనది..అధికారం మనది..అభివృద్ధి చేసేది కూడా మనమే అని మంత్రి పొంగులేటి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అభివృద్ధి చేసే సత్తా మనకే ఉందని, ప్రతిపక్షాల సొల్లు పురాణం వినాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పోరేషన్ లో అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సుజాతనగర్, 20,21 ,22,23, పోస్టాఫీస్ సెంటర్ 24,25,26,27,28,50, సింగరేణి మెయిన్ హాస్పటల్ సెంటర్ 10,11,12,13,49, హనుమాన్ షాప్ సెంటర్ గాజుల రాజం బస్తీ 55,56,57,58,59,60 డివిజన్లలో నిర్వహించిన ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కొంతమంది ఇండిపెండెంట్లు కొత్త అవతారాలు ఎత్తి నాకు శీనన్న తెలుసు, నాకు దగ్గరని మీ వద్దకు వస్తారు. వాళ్ళు ఎవరికి దగ్గర కాదు, మన అందరి గుర్తు ఒకటే హస్తం అని మంత్రి గారు తెలిపారు. కాబట్టి ఈనెల 11వ తేదీన జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్, మిత్రపక్షం సిపిఎం బాలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి ఆడబిడ్డ ఇందిరమ్మలాగ, ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డి, శ్రీనన్న లెక్క మీ శక్తి వంచన లేకుండా కృషి చేసి కొత్తగూడెం కార్పోరేషన్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. త్వరలో ఇక్కడ జరిగే కాంగ్రెస్ విజయోత్సవ సభకు హాజరై ప్రజలకు మరిన్ని మంచి విషయాలు చెబుతానని హామీ ఇచ్చారు. రెండేండ్ల క్రితం మీ అందరి ఆశీస్సులతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. పేదల పక్షపాతిగా వారిని వెలుగులోకి తీసుకురావాలనే కోణంలోనే ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు,ఆడబిడ్డలకు ఫ్రీబస్, ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు వైద్యం, రైతు భరోసా, 2లక్షల రైతురుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని మంత్రి గారు పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మళ్లీ పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభం కానుందని, ఈ ప్రాంత ప్రజలకు ఇండ్ల మంజూరు కోసం ఈ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని ప్రకటించారు. మీ అందరికీ హామీ ఇస్తున్న మన ప్రజా ప్రభుత్వంలో మీ దీవెనలతో నేను మంచి స్థాయిలో మంత్రిగా ఉన్నానని ..మీకు ఇండ్లు ఇచ్చే మంత్రిని నేనే..ఇండ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని నేనే..అధికారం ఉంది కాబట్టి ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి, అభివృద్ధి చేసుకునే అవకాశం మనకు ఉందన్నారు . కేవలం ఎన్నికలకు ఇంకా నాలుగు రోజుల గడువు మాత్రమే ఉందని, అందరూ కష్టపడి వీర సైనికుల్లా మన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని మంత్రి పొంగులేటి కోరారు.

# బీజేపీకి గెలిపించిన వెంటనే రూ.500 కోట్లు తెస్తా

ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కల్పించడంవల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికలైన వెంటనే స్టేడియం నిర్మాణం పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటానని, ఎవరు అడ్డు వస్తారో చూస్తానని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ఎన్నికల ఇంఛార్జ్ ఎర్రం మహేశ్ సహా స్థానిక నేతలంతా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

హుజూరాబాద్ పట్టణానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చిన. కేంద్ర ప్రభుత్వం హుజూరాబాద్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులిచ్చిందో, ఏయే అభివృద్ధి పనులు జరిగాయో పూర్తి వివరాలతో సహా బుక్ లెట్ ప్రింట్ చేయించిన. వాటిని ఇంటింటికీ పంపుతున్నా. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 19 కోట్ల 57 లక్షలు... స్వచ్ఛ భారత్ ద్వారా 1 కోటి 10 లక్షలు.... అమ్రుత్ 16 కోట్ల 25 లక్షలు... స్వనిధి ద్వారా 4వేల 377 మందికి 7 కోట్ల 63 లక్షలు...పట్టణ మౌలిక సదుపాయాల(యూఐడీఎఫ్) ద్వారా 36 కోట్లు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇచ్చింది. వీధి దీపాల మొదలు, రోడ్లు, డ్రైనేజీ, స్మశాన వాటిక నిర్మాణం దాకా అన్నీ కేంద్ర నిధులే... ఇవిగాక సీఎస్సార్, ఎంపీ లాడ్స్ నిధులతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి హుజూరాబాద్ లో ఆసుపత్రికి మెడికల్ ఎక్విప్ మెంట్స్ ఇచ్చిన. వాటిని మెయింటెనెన్స్ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. కానీ అక్కడ డాక్టర్లు, సిబ్బంది ఆశించిన స్థాయిలో లేరు. అట్లాగే కమ్యూనిటీ హాల్స్ నిర్మించిన. బోర్లు వేయించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు ఇచ్చిన. టెన్త్ పరీక్ష ఫీజు నా జీతం నుండే చెల్లించిన.

బీజేపీకి మున్సిపల్ చైర్మన్ పీఠం అప్పగించిన వెంటనే హుజూరాబాద్ పట్టణంలో అర్థాంతరంగా నిలిచిన మినీ ట్యాంక్ బండ్ పనుల పూర్తి చేయిస్తా. పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల మంజు చేయిస్తా. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణికి తక్షణ చర్యలు చేపడతాం. పట్టణంలో అవసరమైన చోట మురుగు కాలువలు, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. హుజూరాబాద్ సుందర పట్టణాలుగా తీర్చి దిద్దేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటా. హుజూరాబాద్‌లో కూడా మినీ స్టేడియం ఏర్పాటుకు కేంద్ర మంత్రిగా ప్రత్యేక చొరవ తీసుకొని నిధుల మంజూరికి కృషి చేస్తా. హుజూరాబాద్ నియోజకవర్గానికే పెద్దదిక్కుగా ఉన్న 100 పడకల ప్రభుత్వ దావఖానాలో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటాం.

మాకు మోసాలు చేయడం రాదు. దొంగ హామీలివ్వడం చేతకాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపు మాటలు నమ్మి మీరు మోసపోయారు. అందుకే మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేలు, నిరుద్యోగ భ్రుతి ఇయ్యలే. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఏమిచ్చారు? గాడిద గుడ్డు తప్ప. అందుకే మంచి పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి ..మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 వెలుతురు:**

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు.తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం.

అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## మేడారంలో అత్యాచారం ఘటన అబద్ధం తేల్చి చెప్పిన జాతీయ మహిళా కమిషన్

**ములుగు,ఫిబ్రవరి 5( వెలుతురు):**

మేడారం జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ కమిటీ తేల్చి చెప్పింది. గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ములుగుకు చేరుకుంది. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరం, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత గ్యాంగ్ రేప్‌పై విచారణ చేపట్టింది. అలాగే ఈ ఘటన జరిగిందంటూ ఆరోపిస్తున్న ప్రదేశాన్ని సైతం కమిటీ సభ్యులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని సదరు కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. దాంతో పోలీసుల నుంచి లిఖిత పూర్వక నివేదిక వచ్చాక.. జాతీయ మహిళా కమిషన్‌కు ఈ ఎంక్వయిరీ కమిటీ.. రిపోర్టును అందించనుంది. మేడారంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మ జాతర జరిగింది. ఈ జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ అయింది. మామిడితోటలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు యువకులు వాష్ రూమ్‌కు వెళ్లిన బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఘటనకు కారణమైన యువకులు జంపన్నవాగు సమీపంలోని ఒక షాపులో దాక్కున్నారని.. వారిని పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆ వార్త కథనంలో పేర్కొన్నారు.ఈ వార్తను ఇప్పటికే ములుగు ఎస్పీ రామ్‌నాథ్ సుధీర్ కేకర్ ఖండించారు. అలాంటి ఘటన ఏదీ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. కమిషన్‌లోని సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ములుగు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించి.. కమిషన్‌కు నివేదిక అందజేయనుంది.

# హై రేంజ్ బిల్డింగ్ నిర్మాణాలపై జాతీయ సదస్సు....

## - సదస్సును ప్రారంభించిన జర్మనీకి చెందిన ప్రముఖ స్ట్రక్షరల్ ఇంజనీర్ మైక్ స్ట్రైచ్...





**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**

పర్యావరహణ హితంగా, హై రేంజ్ భవనాల నిర్మాణం, శాశ్వతమైన కట్టడాలు అనే అంశంపై ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్లో గురువారం నిర్వహించిన మూడు రోజుల స్ట్రక్ ఇ నాట్కాన్ – 2026 సదస్సు గురువారం ప్రారంభమైంది. సదస్సును జర్మనీకి చెందిన ప్రముఖ స్ట్రక్షరల్ ఇంజనీర్ ప్రొఫెసర్ మైక్ స్ట్రైచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్ స్ట్రైచ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హై రేంజ్ భవనాల నిర్మాణం ఎలా చేపట్టాలి, ఎలాంటి నిర్మాణ సామాగ్రి ఉపయోగింలి, ప్లానింగ్, నమూనా వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రక్షరల్ ఇంజనీర్స్ – నాట్కాన్ 2026 ఆర్గనైజింగ్ సెక్రటరి డాక్టర్ ఎస్.పి. అంచూరి మాట్లాడుతూ స్ట్రక్షరల్ ఇంజనీర్స్ సదస్సులో దేశంలో ప్రముఖ స్ట్రక్షరల్ ఇంజనీర్స్ పాల్గొన్నారని, మూడు రోజుల సదస్సులో 60 పేపర్లు, 12 మంది కీ నోట్ స్పీకర్లు, నిర్మాణ రంగంలో ఉన్న నిపుణులు పాల్గొని ప్రసంగిస్తారు. హై రేంజ్ భవనాలు (50 అంతస్తులు) ఎలా నిర్మాంచాలి, భూ కంపాలను ఎలా తట్టుకుంటాయి అనే అంశాలను తెలియజేస్తారన్నారు. మొదటి రోజు టెక్నికల్ స్ట్రక్షరల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎలాంటి డెవలప్మెంట్ ఉన్నాయి, ఆధునిక టెక్నాలజీని ఎలా ఉపయోగించాలనే అంశాలను తెలియజేశారని, రెండవ రోజు నిర్మాణ రంగంలో ఎలాంటి మెటీరియల్ ఉపయోగించాలి, ఏఐ టెక్నాలజీ, నిర్మాణ రంగంలో పరికరాలు వాటి ఉపయోగం వంటి అంశాలపై, మూడవ రోజు నేషనల్ బిల్డింగ్ కోడ్, కొత్త మార్పులు, ఇంజనీర్ బిల్ గురించి నేషనల్ సెమినార్ లో చర్చిస్తామని తెలిపారు. సదస్సులో భాగంగా యుపిఎక్స్ పేరుతో ఎగ్జిబీషన్ ను వివిధ నిర్మాణ రంగ సంస్థలతో కలిసి ఏర్పాటుచేశారు. మొదటి రోజు సదస్సులో సైంటిఫిక్ కమిటి చైర్మన్ హర్షవర్ధన్ సుబ్బారావు, సదస్సు జాయింట్ సెక్రటరీలు ఏడుకొండలు, కె. సాయినాథ్ తో పాటు యువ ఇంజనీర్లు, సైంటిఫిక్ కమిటి సభ్యులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# యువత తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

## - తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 5:**

నిరుద్యోగ యువత తలుచుకుంటే, ఏమైనా చేయగలరని, గత అసెంబ్లీ ఎన్నికలే నిరూపించాయని, గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించింది యువశక్తి మాత్రమే అని ప్రభుత్వ ఉద్యోగాలపై తప్పుడు ప్రచారాలు యువత నమ్మవద్దని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు కొలువుల పండుగ ఏవిధంగా జరిగిందో అందరం చూసామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చాము అంటే అది యువతలో భరోసా కల్పించేందుకే అని వివరించారు నోటిఫికేషన్ ఇస్తే కొలువు వస్తుందని భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని నిరుద్యోగులకు కలిగిందని పేర్కొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగాలు అప్పుడు అంగట్లో సరుకు

గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో సరుకు అమ్మినట్లు అమ్మిందని, పది సంవత్సరాలు యువతను ఇబ్బంది పాలు చేసిన గత పాలకులు నేడు సానుభూతి వలక బోస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వన్ టైం పాస్వర్డ్ రిజిస్టర్ ప్రాసెస్ చేస్తుందని పోలీస్ శాఖలో రిక్రూట్మెంట్ చేస్తుందని, యువతను రెచ్చగొట్టాలని చూస్తే, ఎవరు ఊరుకోరని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఉద్యోగాలపై భారీ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో యువత ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని నిరుద్యోగ యువతకు నూతి శ్రీకాంత్ గౌడ్ భరోసా ఇచ్చారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో పర్యావరణ కార్యకర్త జీడిమెట్ల రవీందర్ కు సన్మానం

**వెలుతురు రవీంద్ర భారతి, హైదరాబాద్ ఫిబ్రవరి 05:**



గౌడ సంఘ ఆధ్వర్యంలో పర్యావరణ కార్యకర్త ఇండియన్ ఎన్విరాన్ మెంట్సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, హరిత విప్లవం పత్రిక సంపాదకులు జీడిమెట్ల రవీందర్ ను గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో భాగంగా పర్యావరణ కార్యకర్తగా పర్యావరణ పరిరక్షణ కోసం పరితపిస్తూ అనేక పర్యావరణ ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషిస్తున్నందుకు గాను గౌడ సంఘం గుర్తించి సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో పంజాల జైహింద్ గౌడ్, డాక్టర్ రేఖ బోయలపల్లి ల ఆధ్వర్యంలో జీడిమెట్ల రవీందర్ కు శాలువా మెమొంటో తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని గౌడ రాజ్య స్థాపనకు గౌడ ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి

- పంజాల జైహింద్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో
- గౌడ రాజ్య స్థాపన కోసం గౌడ ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు
- డాక్టర్ రేఖ బోయలపల్లి తెలంగాణ మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు



సన్మాన గ్రహీత మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్



సన్మాన గ్రహీత పలివెల గ్రామ సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజ్ గౌడ్



సన్మాన గ్రహీత ఊకోండి సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన గౌడ ప్రతినిధుల ఆత్మీయ సన్మానసభలో డాక్టర్ రేఖ బోయలపల్లి తెలంగాణ మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో గౌడ రాజస్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మునుగోడు మండల పరిధిలోని గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులను ఘనంగా శాలువా మెమొంటో లతో సన్మానించారు, సన్మాన గ్రహీతల్లో పలివెల గ్రామ సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజ్ గౌడ్, ఊకోండి గ్రామ సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్, మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, సోలిపురం సర్పంచ్ నక్రకంటి మురళి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మాదరగొని అంజయ్య గౌడ్, ఉప సర్పంచులు, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

- తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి
- సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి5 వెలుతురు:**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా న్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లో రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేంవత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 వెలుతురు:**




తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్టాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్దాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు.




# సంపాదకీయం..

# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?





నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్‌ఎఫ్‌ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్టపి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్‌ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్‌ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

# ఇప్పటికే మోసపోయాం.. మళ్లీమళ్లీ మోసపోవద్దు

**- సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**- రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి**

**- బిఆర్‌ఎస్ నేత, మాజీ జగదీష్‌రెడ్డి పిలుపు**




**సూర్యాపేట, ఫిబ్రవరి5(వెలుతురు:** మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచింద్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వ్లలెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్యం÷–ర తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆర్‌ఎస్ కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయింద్రని అన్నారు.

# బిఆర్‌ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి?

## ఎమెల్యే బండ్ల తీరుపై బిఆర్‌ఎస్ శ్రేణుల విమర్శలు

**గద్వాల,ఫిబ్రవరి5( వెలుతురు:** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు. ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతున్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్లపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

## తొలి దశమలిదశ తెలంగాణ ఉద్యమం అమరుల త్యాగానికి

# పాలకులు పట్టించుకునే నాదుడే లేడా?



**మన్నారం నాగరాజు.**

సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**తెలంగాణ ఉద్యమం ఒక రోజు మొదలై ఒక రోజు ముగిసిన సంఘటన కాదు. అది మన ప్రాంతపు ఆత్మగౌరవానికి సంబంధించిన సుదీర్ఘ పోరాటం. తరతరాలుగా పేరుకుపోయిన అవమానం, నిర్లక్ష్యం, దోపిడీకి వ్యతిరేకంగా చెలరేగిన ప్రజల ఆవేదన. ఆ ఆవేదన రక్తంగా మారినప్పుడు, కన్నీళ్లుగా ప్రవహించినప్పుడు, ఆ ఉద్యమం చరిత్రలో చెరగని ముద్ర వేసింది. తొలి దశలోనూ, మలిదశలోనూ వేలాది మంది తమ జీవితాలను ఈ పోరాటానికి అర్పించారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం ఉన్నప్పటికీ, ఆ త్యాగాల గురించి మాట్లాడేటప్పుడు మన గొంతు ఎందుకు బలహీనంగా మారుతోంది? అమరుల పేర్లు ఎందుకు మసకబారుతున్నాయి? వారిని పట్టించుకునే నాదుడే లేడా అనే ప్రశ్న ఎందుకు మరింత ఘాటుగా వినిపిస్తోంది?**

1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పటి నుంచి తెలంగాణ ప్రాంతం అన్యాయానికి గురవుతూనే వచ్చింది. భాష, సంస్కృతి, వనరులు, ఉద్యోగాలు అన్నింటిలోనూ వివక్ష స్పష్టంగా కనిపించింది. ఈ వివక్షకు వ్యతిరేకంగా 1969లో మొదలైన తొలి దశ తెలంగాణ ఉద్యమం ఒక ఉధృత ప్రజా ఉద్యమం. విద్యార్థులు, యువకులు, ఉద్యోగార్థులు తమ భవిష్యత్తును పక్కన పెట్టి రోడ్లపైకి వచ్చారు. వారు అడిగింది రాజ్యం కాదు, న్యాయం. కానీ వారికి ఎదురైనది కాల్పులు, అరెస్టులు, దమనకాండ. ఆ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య వందలలో ఉన్నా, వారి పేర్లు మాత్రం అధికారిక చరిత్రలో చోటు దక్కించుకోలేకపోయాయి. అసువులు బారిన పడిన యువకుల తల్లులు, కుటుంబాలు అప్పటినుంచి ఒక నిరంతర నిరీక్షణలోనే ఉన్నాయి. తమ పిల్లల త్యాగానికి గుర్తింపు ఎప్పుడొస్తుందో, న్యాయం ఎప్పుడొస్తుందో అన్న ఆశతోనే వారు కాలం గడిపారు. కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యం, రాజకీయ వ్యవస్థ యొక్క మౌనం ఆ ఆశలను క్రమంగా చంపేసింది. తొలి దశ ఉద్యమం ముగిసిన తర్వాత తెలంగాణ సమస్యను రాజకీయంగా పరిష్కరించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించారు. ఆ నిర్లక్ష్యమే ఒక లోతైన గాయంగా తెలంగాణ సమాజంలో మిగిలిపోయింది. ఆ గాయం మలిదశ ఉద్యమంగా మళ్లీ తెరపైకి వచ్చింది. 2000 తర్వాత తెలంగాణ డిమాండ్ మళ్లీ బలంగా వినిపించటం ప్రారంభమైంది. ఈసారి ఉద్యమం మరింత విస్తృతంగా, మరింత భావోద్వేగంగా సాగింది. విద్యార్థుల ఆత్మబలిదానాలు ఒక సమాజాన్ని కుదిపేశాయి. రైతులు, ఉద్యోగస్తులు , సామాన్యులు తమ నిరాశను తమ ప్రాణాల ద్వారానే వ్యక్తం చేశారు. రోడ్లపై, రైల్ రోకో, బస్సు బందులు, ఉద్యమ సభల వద్ద యూనివర్సిటీల లో మరణాలు చోటుచేసుకున్నాయి. ఈ త్యాగాలన్నీ కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణకు దారి తీశాయి. రాష్ట్రం వచ్చిన రోజు ఒక చారిత్రక ఘట్టం. ఆ రోజు తెలంగాణ ప్రజలు ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. కానీ ఆ కన్నీళ్ల వెనుక ఒక మౌన ప్రశ్న కూడా ఉంది ఈ రాష్ట్రం కోసం ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎట్లా ఉన్నాయి, ఏం జరుగుతుంది ? వారి త్యాగానికి న్యాయం జరుగుతుందా? రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సింది. కానీ అవి రాలేదు. అమరుల గుర్తింపు ఒక రాజకీయ అంశంగా మారిపోయింది. ఎవరు అమరులు? ఎవరు కారు? ఎవరి త్యాగం ఉద్యమానికి సంబంధించినది? ఎవరిది వ్యక్తిగతం? అనే ప్రశ్నలు రాజకీయ ప్రయోజనాల కోసం లేవనెత్తబడ్డాయి. త్యాగాన్ని కొలిచే ప్రయత్నం జరిగింది. ఆత్మహత్యలు చేసిన విద్యార్థుల త్యాగాన్ని పక్కన పెట్టే ధోరణి కనిపించింది. ఉద్యమ ఒత్తిడితో, నిరాశతో మరణించినవారి కథలు అణగదొక్కబడ్డాయి. కాల్పుల్లో మరణించిన నిరపరాధుల విషయంలో స్పష్టత ఇవ్వలేదు. అమరుల జాబితా ఒక పారదర్శక ప్రజా రికార్డు కాకుండా, అధికారంలో ఉన్నవారి ఇష్టానుసారంగా మారింది. ఇది ఒక ప్రభుత్వ వైఫల్యంగా మాత్రమే చూడలేం. ఇది మొత్తం తెలంగాణ రాజకీయ వ్యవస్థ వైఫల్యం. ఉద్యమంలో పాల్గొన్నామని చెప్పుకునే ప్రతి పార్టీ ఈ విషయంలో బాధ్యత నుంచి తప్పించుకుంది. అధికారంలో ఉన్నప్పుడు అమరులను వాడుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మౌనం వహించారు. అమరుల త్యాగాన్ని ఒక పార్టీ వారసత్వంగా ప్రకటించుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. అమరులు ఒక పార్టీకి చెందరు. వారు ఒక ప్రాంతపు, ఒక ప్రజల పోరాటానికి చెందుతారు.

అమరుల కుటుంబాల పరిస్థితి ఈ వైఫల్యానికి అద్దం పడుతుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే తల్లులు, భార్యలు, పిల్లలు ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక మచ్చ. ఉద్యోగ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆర్థిక సహాయం అసంపూర్తిగా నిలిచిపోయింది. కొందరికి మాత్రమే న్యాయం జరిగింది. మిగిలినవారు అనాథలుగా మిగిలిపోయారు. ఒక అమరుడి తల్లి తన కొడుకు త్యాగాన్ని గుర్తించమని అడగాల్సిన పరిస్థితి ఒక ప్రజాస్వామ్యానికి పరాభవం. స్మారకాలు నిర్మించడం గౌరవం అనుకునే భ్రమ కూడా ఇక్కడే స్పష్టంగా కనిపిస్తుంది. స్మారకాలు అవసరం. కానీ అవి రాజకీయ ప్రదర్శనల వేదికలుగా మారితే, అమరుల ఆత్మలకు న్యాయం జరగదు. రాయి మీద పేరు చెక్కడం కంటే, ఆ త్యాగానికి అర్థం ఇవ్వడమే నిజమైన గౌరవం. అమరుల జీవిత కథలు, వారి పోరాట నేపథ్యం ప్రజలకు తెలియాలి. వారి త్యాగం ఒక ఫోటో అవకాశంగా మారకూడదు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అమరుల స్థానం దాదాపు శూన్యం. పాఠ్యపుస్తకాలలో ఉద్యమం గురించి రెండు పేజీలు ఉంటాయి. కానీ ఆ ఉద్యమాన్ని నడిపించిన సామాన్యుల త్యాగం కనిపించదు. ఇది చరిత్ర వక్రీకరణ. రేపటి తరానికి తెలంగాణ రాష్ట్రం ఎలా వచ్చిందో తెలియకుండా చేస్తోంది. అమరులను మరిచిపోయిన సమాజం తన భవిష్యత్తును కూడా మరిచిపోతుంది. మీడియా పాత్ర కూడా ఇక్కడ ప్రశ్నార్థకమే. వార్షికోత్సవాల రోజున మాత్రమే అమరుల కథలు ప్రసారం అవుతాయి. రాజకీయ నాయకుల ప్రసంగాలకే ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబాల వేదన, నిరాశ, పోరాటం ప్రధాన కథగా మారదు. సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యేంతవరకే అమరుల గుర్తింపు. ఆ తర్వాత మళ్లీ మౌనం. ఈ మౌనం అమరులపై రెండోసారి జరిగే హింస. ఈ పరిస్థితిలో ప్రజల బాధ్యతను కూడా తప్పించుకోలేం. అమరుల త్యాగాన్ని మనం కూడా ఒక రాజకీయ వాదనగా మాత్రమే చూస్తున్నాం. ప్రశ్నించటం మానేశాం. గుర్తు చేయటం మానేశాం. అమరుల గౌరవం కోసం నిరంతరంగా పోరాడాల్సిన బాధ్యతను విస్మరించాం. అమరులు మనకిచ్చిన రాష్ట్రంలో, వాళ్ల కుటుంబాలు పరాయి వాళ్లలా బతుకుతుంటే, అది మన సమిష్టి వైఫల్యం.

ఇప్పుడు తెలంగాణకు అవసరం ఒక స్పష్టమైన, నైతిక మార్పు. రాష్ట్రం ఏర్పడటం ఒక రాజకీయ ఘట్టం మాత్రమే అయితే, ఆ రాష్ట్రానికి ఆత్మనిచ్చింది మాత్రం ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగమే. తొలి దశ నుంచి మలిదశ వరకూ తెలంగాణ ఉద్యమంలో తమ జీవితాలను కోల్పోయిన వారందరికీ సమగ్రంగా, పారదర్శకంగా గుర్తింపు ఇవ్వకపోతే అది చరిత్రపట్ల చేసిన అన్యాయంగా నిలుస్తుంది. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా, స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేసి అమరుల జాబితాను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాల్సిన అవసరం అత్యవసరం.

ఈ కమిషన్ పని కేవలం పేర్ల సేకరణకే పరిమితం కాకూడదు. ఉద్యమ కాలంలో జరిగిన ఘటనలు, త్యాగాల నేపథ్యం, కుటుంబాలపై పడ్డ సామాజికఆర్థిక ప్రభావాలను కూడా సమగ్రంగా అధ్యయనం చేయాలి. అమరుల కుటుంబాలకు సంపూర్ణ పునరావాసం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ఉపాధి, విద్య, వైద్య సౌకర్యాలు, గౌరవప్రదమైన జీవితం ఇవన్నీ హామీలుగా కాకుండా హక్కులుగా అమలు కావాలి. ప్రతి అమరుడి కుటుంబం "రాష్ట్రం మమ్మల్ని మర్చిపోలేదు" అని నమ్మే స్థితి రావాలి.

అలాగే విద్యా పాఠ్యాంశాల్లో తెలంగాణ ఉద్యమ చరిత్రను, ముఖ్యంగా అమరుల త్యాగాలను తప్పనిసరిగా చేర్చాలి. భవిష్యత్ తరాలు ఈ రాష్ట్రం ఎలా ఏర్పడిందో, ఎవరి రక్తంతో నిలిచిందో తెలుసుకోవడం అత్యంత ముఖ్యం. చరిత్రను పుస్తకాల్లో నిలపకపోతే, అది క్రమంగా మరిచిపోవడానికి దారి తీస్తుంది. ప్రతి సంవత్సరం అమరుల కుటుంబాల స్థితిగతులపై ప్రభుత్వం ప్రజలకు ఒక స్పష్టమైన నివేదిక ఇవ్వాలి. ఇది కేవలం లెక్కల కోసం కాదు, బాధ్యతను గుర్తుచేసే నైతిక ప్రక్రియగా ఉండాలి.

రాష్ట్రం నలదిక్కులా ఢిల్లీలోని ఇండియా గేట్ తరహాలో అమరవీరుల స్థూపాలను ఏర్పాటు చేయాలి. అవి కేవలం శిల్పాలు కాకుండా, ప్రజలను ఆలోచింపజేసే స్మారక చిహ్నాలుగా ఉండాలి. టూరిజాన్ని పెంపొందించడంలో భాగంగా కళాకారులు, రచయితలు, గాయకులతో తెలంగాణ ఉద్యమంపై సాహిత్యం, పాటలు, నాటకాలు రూపొందించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. త్యాగాల కథలు కళ రూపంలో ప్రజల్లోకి వెళ్తే, అవి మరింత బలంగా నిలుస్తాయి. లేకపోతే ఈ ప్రశ్న మరింత ఘాటుగా మారుతుంది తెలంగాణ ఉద్యమ అమరులను పట్టించుకునే నాదుడే లేడా? లేక పాలకులను అడగాల్సిన మనమే మౌనంగా మారిపోయామా? రాష్ట్రం రావడం ఒక దశ మాత్రమే. ఆ రాష్ట్రానికి ఆత్మనిచ్చింది అమరుల త్యాగమే. ఆ త్యాగాన్ని గౌరవించని తెలంగాణ పాలకులు , చరిత్రకు న్యాయం చేయలేని తెలంగాణగా మిగిలిపోతుందనేది నగ్నసత్యం.

# ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేయాలి

**- అగ్రకుల అభ్యర్థులు పంచే డబ్బులు తీసుకోండి ఓట్లు మాత్రం బీసీలకే వేయండి**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**
ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకొని బీసీల ఆత్మగౌరవాన్ని చాటాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ బీసీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా బీసీలంతా ఐక్యమై పెద్ద సంఖ్యలో బీసీ కౌన్సిలర్లను గెలిపించుకోవాలన్నారు అగ్రకులాలకు లేని పార్టీల పట్టింపులు బీసీలకు ఎందుకని అన్నారు.అయిదు శాతం లేని వారు 60 శాతం జనాభాపై పెత్తనం చేయడం ఏమిటని 80 సంవత్సరాలుగా అగ్రకుల రాజకీయ నాయకుల పల్లకీలు మోస్తూనే ఉన్నామని ఇంకా ఎన్ని రోజులు మోయాలని అన్నారు.అగ్రకులాల నాయకులు పంచే డబ్బులు తీసుకోండి కానీ ఓట్లు మాత్రం బీసీలకే వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**46 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోయల్ కార్ కన్నయ్య**







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 5**
46 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోయల్ కార్ కన్నయ్య గురువారం నాడు వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు.గత ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ గా గెలిపించి అబివృద్ధి చేయడానికి అవకాశం ఇచ్చిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రెండవ సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని మహిళలను,యువకులను,వార్డు ప్రజలను వేడుకుంటున్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి 46 వ వార్డు అభివృద్ధి చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి టి సి.మోహనరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు,మాజీ సి డి సి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి.కాంగ్రెస్ కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నాసిక్ డోలు డప్పు చప్పులతో వినూత్న ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థి శ్రీకాంత్

**- ఎమ్మెల్యే రమణారెడ్డి సహకారంతో 39 వార్డు అభివృద్ధి**

**- 39 వార్డులో విస్తృత ప్రచారం చేస్తున్న బిజెపి ఫ్లోర్ లీడర్ మోటూరు శ్రీకాంత్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 5**
కామారెడ్డి పట్టణంలోని 39 వ వార్డు లో కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమ ణారెడ్డి సహకారంతో శీఘ్ర అభివృద్ధి చేపడతానని 39 వ వార్డు బిజెపి అభ్యర్థి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరు శ్రీకాంత్ చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. పట్టణ సమస్యలపై బిజెపి తరఫున పోరాడనని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సహకారంతో, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి ఆశీర్వాదంతో వార్డు అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలో ఎవరు చేపట్టిన విధంగా నాసిక్ డోలు డప్పు వైద్యాలతో వార్డులోని గల్లీలలో వినూత్నంగా ఇంటింటి ప్రచారం బిజెపి అభ్యర్థి శ్రీకాంత్ ఇతర మద్దతుదారులు చేపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింట మహిళలకు బొట్టు పెడుతూ ఓట్లను వేసి గెలిపించాలని ప్రచారం చేపడుతున్నారు. వార్డు సమస్యలను మంచినీటి సమస్య, రోడ్ల సమస్య, విద్యుత్ సమస్య , అర్హులైన వారికి ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయిస్తానని ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇళ్ల స్థలం లేని వారికి ప్రభుత్వం ద్వారా ఇళ్లస్థలాలు ఇప్పిస్తానని కార్మికుల ఉపాధి కల్పించడానికి కృషి చేస్తానని వార్డు ప్రజలకు హామీ ఇస్తున్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్.

**- శేరిగూడలో నాయకులకు మంచిరెడ్డి దిశానిర్దేశం**

**- ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త మన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బాధ్యతతో పనిచేయాలి**

**- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 5:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ లోని14, 15, 16వ వార్డులబీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన పార్టీ బలోపేతం ఇంటింటి ప్రచారం ఓటర్లతో సమన్వయం మరియు ఎన్నికల వ్యూహాలపై నా యకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమఅభి వృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంచేస్తున్నఅరాచకాలను ప్రజలకు వివరి స్తూ భారీ మెజారిటీతో విజయం సా ధించేందుకుకృషి చేయాలనిసూచిం చారు అలాగే ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి శేరిగూడలో అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగ రవేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదిత రులుపాల్గొన్నారు

# ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా లో పాల్గొన్న టీపీటీఎఫ్







**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 05:**
ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యాన గురువారం రోజున న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న మహా ధర్నా లో తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి మరియు అఖిల భారత విద్యా హక్కు వేదిక జాతీయనా యకులు ప్రొఫెసర్ వికాస్ గుప్త , ప్రొఫెసర్ మధుప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ ధర్నా లో అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న విద్యారంగ సమస్యలువెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలన్నారు. NPS/UPS రద్దు చేసి, OPS పునరుద్ధరించాలన్నారు. శాస్త్రీయదృక్పథం లేని, లౌకిక విలువలకు తావులేని , చరిత్రపాఠ్యాంశాలను వక్రీకరించే నూతన జాతీయ విద్యా విధానం చీజూ-2020 రద్దు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పిం చాలని కోరారు. హేతుబద్ధీకరణ పేరట పాఠశాలల మూసివేతను, పాఠశాలల విలీన ప్రక్రియని నిలిపివేయాలన్నారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం పదిశాతం నిధులు కెటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా విద్యలో నాణ్యతకోసం చర్యలు చేపట్టాలని కోరారు.

# జీవనశైలి మార్పులతోనే గుండెజబ్బులకు నివారణ సాధ్యం

**- గంటల తరబడి కూర్చోవడం ఆరోగ్యానికి హానికరం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 వెలుతురు:**
ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న శారీరక అలసత్వమే గుండెజబ్బులు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులకు ప్రధాన కారణమవుతోందని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఇంటర్నల్ మెడిసిన్ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ శ్రీకరణ్ ఉద్దేశ్ హెచ్చరించారు. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం ధూమపానం కంటే కూడా ప్రమాదకరమని ఆయన స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేటి ఉద్యోగ జీవితం మనిషిని కదలకుండా కుర్చీలకే పరిమితం చేస్తోందని,ఇదే గుండె ఆరోగ్యాన్ని మెల్లగా దెబ్బతీస్తోందన్నారు.రోజువారీ జీవనంలో కదలికను భాగం చేసుకుంటేనే దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెట్టవచ్చని సూచించారు. కార్యాలయాల్లో పనిచేసే వారు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి లేచి కాసేపు నడవాలని తెలిపారు. రోజుకు కనీసం 8 వేల అడుగులు వేగంగా నడవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. వారానికి కనీసం 75 నిమిషాల పాటు తీవ్రమైన వ్యాయామం చేయడం, అలాగే రెండు సార్లు స్ట్రెంత్ ట్రైనింగ్ చేయడం ద్వారా గుండెతో పాటు కండరాల బలం పెరుగుతుందని చెప్పారు. సరిపడ నిద్ర కూడా ఆరోగ్యానికి కీలకమని, రోజుకు కనీసం 7 గంటల గాఢ నిద్ర అవసరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ




ఒకే సమయానికి నిద్రపోవడం వల్ల శరీర జీవగడియారం సక్రమంగా పనిచేస్తుందని తెలిపారు. ఆహారపు అలవాట్లలో మార్పులు లేకుండా ఆరోగ్యం సాధ్యం కాదని డాక్టర్ ఉద్దేశ్ పేర్కొన్నారు. ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ వాడటం, పీచు పదార్థాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఎర్ర మాంసాన్ని తగ్గించి మొక్కల ఆధారిత ప్రోటీన్లకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గుండెను రక్షించుకోవచ్చన్నారు. ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక కొలెస్ట్రాల్ ఉన్న పదార్థాలను పూర్తిగా నివారించాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడతాయని ఆయన స్పష్టం చేశారు.క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదకర వ్యాధులను తొలిదశలోనే గుర్తించి నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కేసీఆర్ ను మహాత్మగాంధీతో పోల్చడం సరైంది కాదు

**- టిపిసిసి నేత ప్రసాద్ సగరపు**

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 5 :**
భారత దేశానికి స్వాతంత్రం సాధించే వరకు అహింస మార్గంలో పోరాడిన మహాత్మగాంధీతో కేసిఆర్ ను పోల్చడం సరైంది కాదని టిపిసిసి నేత ప్రసాద్ సగరపు అన్నారు. మహాత్మగాంధీ అహింస మార్గంలో పోరాడితే కేసిఆర్ తన మాటలతో యువత, విద్యార్థి లోకాన్ని రెచ్చగొట్టి ఎందరో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేందుకు ఉసిగోలిపారని ఆరోపించారు. మహాత్మా గాంధీ నిరాడంబరతకు మారుపేరు కాగా, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో విలాసవంతమైన జీవితాన్ని గడిపారని, వీరిద్దరినీ పోల్చడం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి తగదని విమర్శించారు. స్వాతంత్రం వచ్చాక గాంధీజీ ఏలాంటి పదవులకు ఆశపడకుండా దేశాన్ని ముందుకు నడిపిస్తే తెలంగాణ వచ్చాక కేసిఆర్ అన్ని పదవులు తనకే కావాలని, తన కుటుంబానికే కావాలని తీసుకున్నారని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను దోచుకోని వేల కోట్లను కేసిఆర్ కొల్లగొట్టారని ఆరోపించారు. ఇలాంటి కేసిఆర్ ను మహాత్మ గాంధీతో పోల్చడం సరైంది కాదని చెప్పారు.

## రేవంత్ సర్టిఫికేట్ ఉపసంహరించుకోవాలి

**హైదరాబాద్ ఫిబ్రవరి 5 వెలుతురు:**
రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికేట్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని హార్వర్డ్ యూనివర్సిటీకి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ-మెయిల్ పంపించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రిపై లేనన్ని 89 క్రిమినల్ కేసులు రేవంత్ రెడ్డిపై ఉన్నాయని వెల్లడించారు. 'ఓటుకు నోటు' కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్గా దొరికి, 50 రోజులు జైలులో గడిపిన చరిత్ర రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ప్రస్తుత పాలనలో పలు కుంభకోణాలకు పాల్పడుతూ, తెలంగాణ ప్రజలపై రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకుంటున్నారని ఆరోనించారు. రాజకీయ ప్రత్యర్థులపై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం ఒక ముఖ్యమంత్రికి తగదని మండినడ్డారు. 21వ శతాబ్దానికి రేవంత్ రెడ్డి ఏమాత్రం పనికిరారని, రాతియుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండరని ఎద్దేవా చేసారు.

# అల్గునూరును అభివృద్ధి చేస్తాం బిజెపికి ఒక అవకాశం ఇవ్వండి

**- అలుగునూరు మార్పు బిజెపితోనే సాధ్యం...**

**- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి...**

**- 8వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్ ను గెలిపించండి...**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 05:**
అలుగునూర్ అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బిజెపికి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం



ఇవ్వాలని , అలుగునూరు సమగ్ర అభివృద్ధి , మార్పు బిజెపి తోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరులోని చేపల కాలనీ, తమిళ కాలనీ, వినాయక నగర్లో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి సంతోష్ తో కలిసి బొంతల కళ్యాణ్ చంద్ర ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మహానగరాలు వరంగల్, హైదరాబాద్ లకు ముఖద్వారంగా ఉన్న అల్గునూరు అభివృద్ధి చెందిందా..? వెనుకబాటుకు గురైందా...? అనే విషయంపై ప్రజలంతా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అలుగునూరు అభివృద్ధి కోసం ఏ పార్టీ కూడా చిత్తశుద్ధితో ఆలోచన చేయలేదని , ఇక్కడి ప్రాంత వెనుకబాటు ప్రధాన కారణం ఇక్కడ అధికారం చెలాయించిన అనేక పార్టీల దేనన్నారు. ప్రధానంగా అలుగునూరు తలాపున మానేరు డ్యాం ప్రాజెక్టు ఉన్న గుక్కెడు తాగు నీళ్లు తాగలేని దయనీయ పరిస్థితి ఇక్కడ ఉందని, 50 ఏళ్ల క్రితం కట్టిన మానేరు డ్యామ్ నుండి కనీసం ప్రజలకు తాగునీళ్లు అందించడానికి కృషి చేయలేని పార్టీలకు మళ్లీ ఎందుకు అవకాశం ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. మోసపూరిత హామీలు, మాయ మాటలు చెప్పే పార్టీల కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనీ, ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యలు, అభివృద్ధి కోసం కృషి చేసే బిజెపి పార్టీకే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో 8వ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయం గా, అలుగునూరు డివిజన్ ప్రజల సంక్షేమం , బిజెపి లక్ష్యం గా అలుగునూరు మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బిజెపికి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, . కమలం పువ్వు గుర్తుకు ఓటేసి , బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్ ను గెలిపించాలని కోరారు. అలుగునూర్ మార్పు కోసం పది ప్రధాన అంశాలను పరిష్కరించాలనే లక్ష్యంతో బిజెపి ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ముఖ్యంగాడివిజన్ మొత్తానికి 24 గంటల తాగు నీటి సౌకర్యం, డివిజన్లో పెండింగ్లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల పూర్తి.. వీధిదీపాల ఏర్పాటు. నూతన స్మశాన వాటిక నిర్మాణం, వైకుంఠ రథం, కర్మకాండ నిలయం.,వరంగల్, హైదరాబాద్ రూట్లలో కరీంనగర్ పట్టణ స్వాగత తోరణం, నూతన బస్ స్టాప్ లు, సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం..అలుగునూరు డివిజన్ మొత్తానికి వాడల పేర్లతో, రోడ్డు నంబర్లతో శాశ్వత చిరునామాలు గూగుల్ మ్యాపింగ్ తో.. అలాగే డివిజన్లోని అనుబంధ ప్రాంతాలకు అలుగునూరు 2 కింద అధికారిక గుర్తింపు, శ్రీ వెంకటేశ్వర కాలనీ, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, చేపల కాలనీ , తమిళ కాలనీ, వినాయక నగర్ లకు గుర్తింపు కోసం చర్యలు., డివిజన్లోని అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి., అత్యాధునిక వసతులతో హెల్త్ కేర్ సెంటర్, ఓపెన్ జిమ్, క్రీడా ప్రాంగణం , ప్రజల భద్రత కోసం ముఖ్య కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు.డివిజన్లోని ప్రజల సమస్యల నమోదు కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్., చేపల కాలనీ కెనాల్ సమీపంలో నూతన ఫిష్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం... డివిజన్లో మహిళలు, యువకులు , రైతుల ఉపాధి కల్పన కోసం కృషి... లాంటి ప్రాధాన్యత అంశాలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి కి ఈఎన్నికల్లో మద్దతు ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరినీ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్, నాయకులు సిరిసిల్ల నరసయ్య, వినయ్, చిందం అంజి, మహిళా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 5:**
గురువారం రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# కుష్టు వ్యాధిపై నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

## - సకాలంలో గుర్తిస్తే కుష్టు వ్యాధికి పూర్తిగా చికిత్స డా. ప్రవీణ్ కుమార్



**గుండాల, ఫిబ్రవరి 05 (వెలుతురు):**
గుండాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ప్రవీణ్ కుమార్ తెలిపారు. శరీరంపై ఎర్రని మచ్చలు కనిపించడం, స్పర్శ తెలియకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తించి చికిత్స పొందితే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని స్పష్టం చేశారు. బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, పాచిల్ల గ్రామ సర్పంచ్ అల్లంశెట్టి మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రాము కుష్టు వ్యాధి నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా న్యూక్లియస్ టీం సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండలం మాజీ అధ్యక్షులు గురుకు శివ మాదిగ మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 05:**
ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండలం మాజీ అధ్యక్షులు గురుకు శివ మాదిగ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ, ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి రామన్నపేట మండలంలో ఉద్యమ బలోపేతానికి నిరంతరం శ్రమించి, ప్రతి గ్రామంలో నూతన కమిటీలను నిర్మించడంలో నీ శ్రమను ఎప్పటికీ మర్చిపోలేమని. మంద కృష్ణ అన్న ఇచ్చిన ఎలాంటి పిలుపునైనా విజయవంతం చేయడానికి 100% కష్టపడి పనిచేసేవారని ,ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శివ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ, సీనియర్ నాయకులు దండోరా మల్లేష్ అన్న, జిల్లా కార్యదర్శి నల్ల స్వామి, కక్కిరేణి పాపన్న, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుబ్బ దానయ్య , వలిగొండ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్రశీ, వంగాల మారయ్య, కందాల దేవేందర్, బిక్షం, మేడి స్వామి, రవీందర్, పరమేష్, నల్ల ఎల్లేష్, బొడ్డు శంకర్, ఇంద్రపాలనగరం గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల సాయికుమార్, శివగళ్ల జ్ఞానేశ్వర్, పుట్టల రామచంద్రం, టి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట డిగ్రీ కళాశాలలో యోగా సర్టిఫికెట్ కోర్స్ విజయవంతం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 05:**
స్థానిక రామన్నపేట డిగ్రీ కళాశాలలో యోగా సర్టిఫికెట్ కోర్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ 30 రోజుల యోగా సర్టిఫికెట్ కోర్సును ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిజిక్స్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రవీందర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నబాబు సమన్వయంతో నిర్వహించారు. ఈ కోర్సులో పాల్గొన్న విద్యార్థులు యోగాలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ, యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని, ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ హరికృష్ణ విద్యార్థులతో యోగాసనాలు వేయించి, యోగా ప్రాధాన్యతపై చక్కటి ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 05:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం) వాలంటీర్ (బీహార్ లో జరిగే) జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో బిఏ ప్రథమ సంవత్సరం చదువుచున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నోముల సాయి తేజ, ఫిబ్రవరి 16 నుండి 22 వరకు,ఏడు రోజులపాటు బీహార్ రాష్ట్రం లోని సస్రాం లో జరిగే జాతీయ సమైఖ్యతా శిబిరానికి ఎంపిక కావడం జరిగింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లో నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ పాట్నా ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం సస్రాం లోని శాంతి ప్రసాద్ జైన్ కాలేజ్ లో ఫిబ్రవరి 16 నుండి 22 వరకు నిర్వహించే జాతీయ సమైక్యతశిబిరానికి-2026కు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించి కల్చరల్ అంశాలలో ప్రతిభ కనబర్చి జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన సాయి తేజ నుకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జే. చిన్నబాబు, మరియు జాతీయ సేవా పథకం యూనిట్ వన్ ప్రోగ్రాం అధికారి తాటిశెట్టి శ్రీనివాసులు తదితర అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# ఒకటో వార్డులో బీజేపీ ముమ్మర ప్రచారం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్నంలోని ఒకటో వార్డులో బిజెపి అభ్యర్థి పత్రి లలితా రామకృష్ణ గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని, నారాయణఖేడ్ పట్టణంలో ఒకటో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యేకంగా విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. గత పాలకుల వైఫల్యంతోనే వార్డు అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత 15 సంవత్సరాలుగా రాజకీయంగా, వివిధ సామాజిక చైతన్య కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తిగా నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లతో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం..

## - ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

**నార్కట్ పల్లి, వెలుతురు ఫిబ్రవరి 5:**
మోదీ ప్రభుత్వం ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు నార్కెట్ పల్లి మండల కేంద్రంలో తాపీ మేస్త్రిల ఆధ్వర్యంలో కరపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విబ్జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్



చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య కార్యదర్శి బొల్లెద్దు సైదులు కుక్కల వెంకన్న మంద వెంకటేశ్వర్లు చిరుమర్తి లింగస్వామి ముత్యాలు లింగస్వామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - విధులకు గైర హాజరైన ముగ్గురు వైద్యులకు షోకాజ్ నోటీసులు జారి.

## - వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్.





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 05:**
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఓపి విభాగమును, వార్డులలో తిరిగి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిస్టర్ లను పరిశీలించి అనుమతులు లేకుండా గైర్హాజరైన ముగ్గురు డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారి చేస్తున్నట్లు తెలిపారు. వైద్యులతో సమావేశమై ఆస్పత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు అందిస్తున్న మందుల పై ఆరాతీశారు మందుల నిల్వలను పరిశీలించారు. అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని అన్నారు. స్థానిక నాయకులు ఆయనను కలిసి ఆసుపత్రి భవనం శిథిల దశకు చేరుకుందని నూతన భవనం ను ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని ఆయనను కోరారు. వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, పరిశీలనలో ఉందని ఆయన వారికి తెలిపారు. ఆయన వెంట డిసిహెచ్ఎస్ చిన్నా నాయక్, వైద్యులు స్వాతి బాయి, నవీన్ సింగ్, మాధవచారి, దేవేందర్, సుమంగళి, హెడ్ నర్సులు సువర్ణ, సోలి , జ్యోతి, నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వెల్మజాలలో పులి అడుగులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ ఆఫీసర్స్ సూచన

## - వెల్మజాలలో పులి కలకలం భయాందోళనలో రైతులు





**గుండాల, ఫిబ్రవరి 05 (వెలుతురు):**
గుండాల మండలం వెల్మజాల గ్రామంలో పులి అడుగులు కనిపించడంతో గ్రామ రైతులు ఆందోళనకు గురయ్యారు. పొలంలో గుర్తించిన అడుగులను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు అవి పులి అడుగులేనని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ ఆఫీసర్స్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను గ్రామ పరిధిలోనే ఉంచాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పశువులను గ్రామ పరిధిలోనే ఉంచాలని, రాత్రి సమయంలో పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారాలు తెలిపారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ కవిత శ్రీనివాస్, కురుమిళ్ళ నవీన్, చర్చి ఫాదర్ జాన్ క్రిస్టఫర్, వార్డు సభ్యురాలు మంజుల అశోక్, రైతులు జోలం పాండు, నోముల నరసయ్య తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

# పేదోడి ఇల్లు కంటే 'కాళేశ్వరం' కమిషన్లే ముఖ్యం అనుకున్నారు..!

## - గత పాలకులపై అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి నిప్పులు



**అశ్వరావుపేట / సత్తుపల్లి వెలుతురు ఫిబ్రవరి 05 :-**
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు.

### కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం!

ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు.

### దొరల పాలన వర్సెస్ పేదల పాలన

నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.

### ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు!

అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.

### మొన్నటి ఫలితాలే రిపీట్ అవుతాయి

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.



# దేవి రెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం గా ఉచిత కంటి అద్దాల ప్రధాన కార్యక్రమం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 05:**
మునిగింపుల గ్రామంలో దేవి రెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థంగా ఉచిత కంటిపుర చికిత్స శిబిరం లో భాగంగా ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత కంటి అద్దాలు ప్రధానం చేయడం జరిగింది. ప్రోగ్రాం కోఆర్డినేటర్ తోలుపునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ ఉచిత కంటి పొర చికిత్స శిబిరశీ నిర్వహించిన దేవి రెడ్డి వీరేందర్ రెడ్డి మాతృమూర్తి మాజీ సర్పంచ్ దేవ రెడ్డి సావిత్రమ్మ ముఖ్యఅతిథి ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య ,ఆకిలపక్షం నాయకులు తాళ్ల పెల్లి జితేందర్, ఉయ్యాల నరసింహ, గాదె కృష్ణ, మామిడి నర్సిరెడ్డి, గ్రామ ప్రజలు వాలంటరీ స్ పాల్గొని ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వచ్చిన అతిథులు మాట్లాడుతూ ఖర్చుతో కూడినటువంటి కంటి పొర చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ మునిపంపుల చుట్టుపక్కల పరిసర గ్రామ ప్రజలు రెండువేల పైచిలుకు మంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం జరిగింది . 150 మంది ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఊరి అభివృద్ధికై భవిష్యత్తులో కార్యక్రమాలు చేస్తానని నిర్వాహకులు చెప్పడం స్వాగతించాల్సిన విషయమని వచ్చిన అతిథులు చెప్పడం జరిగింది.

# ఎన్నికలు ఏవైనా ప్రజలే గెలవాలి

## - స్వప్న అభిషేక్ షెట్కార్





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో ఎన్నికలు ఏవైనా ప్రజలే గెలవాలని బీఆర్ఎస్ నాయకులు మూడు, నాలుగవ వార్డ్ అభ్యర్థులు స్వప్న అభిషేక్ షెట్కార్ లు అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలో మూడో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వార్డు అభివృద్ధికై పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అందువల్ల వార్డు ప్రజలు తమకు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వార్డులలో మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానన్నారు.

### ఆఖరి మజిలీకి పదివేల ఆర్థిక సహాయం

ప్రతి వ్యక్తి జీవితంలో ఆఖరి మజిలీ అత్యంత ప్రాముఖ్యమైందని, మూడవ నాలుగవ వార్డులలో ఆరోగ్యం సహకరించగా,అనివార్య కారణాల వల్ల ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలు నిర్వహించడానికి తనవంతుగా రూపాయలు పదివేల ఆర్థిక సహాయం చేస్తానని స్వప్న అభిషేక్ షెట్కార్ చెప్పారు. రాజకీయ నేపథ్యంతో పాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్డు ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి ఆయా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలోబిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరమేష్,రవీందర్ నాయక్, సోమ సిద్ధిరాములు, నర్సిములు, లింగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05 :**
సంగారెడ్డి జిల్లా :- ఆదరించి గెలిపిస్తే నారాయణఖేడ్ పట్టణంలోని 11వ వార్డును అన్ని రంగాలు అభివృద్ధి చేస్తానని చీలపల్లి రుక్మిణి గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం 11వ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను వార్డు సభ్యులకు అందేలా చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారంతో వార్డులో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ ప్రశాంత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలు చేయడం త్రీవంగా ఖండిస్తున్నాం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బైరిక రమాకాంత్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 5:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బైరిక రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఒక వీధి రౌడీ లాగా ఒక అజ్ఞాని లా గ కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలుచేయడం ఇబ్రహీంపట్నంనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖం డిస్తున్నాం ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డిగారిపై అర్థం లేని విమ ర్శలు చేస్తుపాత కేసులు ఉన్నవాళ్లను ఎలక్షన్ సమయంలో పోలీసులువిచారణ చేయడంగాని బైండోవర్ చేయడం గాని సర్వసాధారనము దాన్నికాంగ్రెస్ పార్టీకి రుద్దడం అనేది చట్టంపట్ల మీ కుఉన్నాఅవగాహ నరాహిత్యం చట్టము గురించి తెలియకపోతే మీనానని అడిగి తెలుసు కుంటే బాగుంటది ప్రశాంత్ రెడ్డి ఎన్నడులేని విధంగా మల్ రెడ్డి రంగారెడ్డిగారు ఒక్కఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోనే 220 కోట్లు రూపాయలు పెట్టి సిసి రోడ్లు.మురుగునీటి వ్యవస్థ100 పడకల సూ పర్ స్పెషాలిటీ ప్రభుత్వఆసుపత్రి కట్టించి అభివృద్ధి చేస్తూ ఉంటే బిఆర్ ఎస్ నాయకులు కళ్ళు ఉండి కూడా చూడ లేని మూర్ఖులలాగా ప్రవర్తిస్తున్నారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెం డు సంవత్సరాలు కాలంలోనే ఎమ్మెల్యేమల్ రెడ్డిరంగారెడ్డి గారు చేసిన అభివృద్ధిని చూసి ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీలోఉన్న ప్రజలందరూ ఎమ్మెల్యేగారికి ఒకపక్కకొనియాడుతూనీరాజనాలు పడుతూ ఉంటేమరోపక్కఅదిఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఈర్షతో విమర్శలు చేస్తూమాట్లా డుతున్నారు ప్రజలు మీకు కర్రుకాల్చివాతలు పెట్టిఇంట్లో కూర్చోబెట్టిన మీకు ఇంకా బుద్ధి రావట్లే దుగత15 ఏళ్లుగా అభివృద్ధిని పక్కన పెట్టి తండ్రి కొడుకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ దోచుకొని దాచుకోవడం జరిగిందిమీరు నిజంగానే ఇబ్రహీంపట్నంను అభివృద్ధి చేసిఉంటే ఈరోజు మున్సిపాలిటీలో పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకక బయటప్రాంతాల నుండి దిగుమతి చేసు కొని పోటీచేయించ వలసిన అవసరం లేకుండ ఉండే కదా నిజంగాఇది హాస్యాస్పదంగా ఉంది దీన్ని బట్టి మీపార్టీ పరిస్థితి మరియు మీ పరిస్థితి ఏంటో మీకు మీరేప్రశ్నించు కోవలసిన అవసరం ఉన్నదిఒకపక్క సర్వేలన్నీ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు అనుకూలంగా ఇస్తూ ఉంటేదిక్కుతో చక బిఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడంలేదు ఈసారి మున్సిపాలిటీలో బిఆర్ ఎస్ అభ్యర్థుల కు కనీసం డిపాజిట్ కూడారాదు అన్నచేదు నిజాన్ని జీర్ణించుకోలేక ఇతరపార్టీలతో లోపాయకారి ఒప్పందంచే సుకున్నారు. ఎక్కడ కూడా ఒంటరిగా గెలిచే సత్తాలేదు అన్నది నిజంకదా ప్రశాంత్ రెడ్డిఇక్కడ మీతాటకు చప్పులకు బయటపడేవాడు ఎవడులేడు మీ రౌడీఇజం మల్ రెడ్డి రం గారెడ్డిగారి ముందుసాగదు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి గారిని విమర్శిస్తే కాంగ్రెస్ కార్యకర్తలుమీ పనిపడతారు అని హెచ్చరించారు

# కామారెడ్డి మున్సిపల్ లో 8 వార్డులలో ప్రభుత్వ సలహాదారుడు ప్రచారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 5** గురువారం నాడు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో3, 4, 5, 8, 26, 29, 30, 31 వార్డులలో షబ్బీర్ అలీ పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలుహారతులతో, యువత గజమాలలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ



సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అందరూ వచ్చి అభివృద్ధి చేస్తామని వాగ్దానాలు చేస్తారు.. కానీ మేము అభివృద్ధి చేసి, చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడుగుతున్నాం!ముఖం చాటేసిన నాయకులకు బుద్ధి చెప్పండి ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండున్నర ఏళ్లు ప్రజలకు ముఖం చాటేసిన నాయకులు, మళ్లీ ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారు. కేవలం రెచ్చగొట్టే మాటలతో, కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి. మానవత్వమే మా మతం: మనుషులంతా ఒక్కటే. మానవత్వం తర్వాతే మతాలు, కులాలు వస్తాయి. మనకు కావాల్సింది అభివృద్ధి. కామారెడ్డిని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం.



కామారెడ్డి ప్రత్యేక మేనిఫెస్టో ముందుకు వెళ్దాం పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం మేము ఒక ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించాం. ఇది కేవలం కాగితాల మీద ఉండే హామీ కాదు, ప్రతి వార్డుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక. డ్రైనేజీలు, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనలో మా అభ్యర్థులు మీకు జవాబుదారీగా ఉంటారు. నేనే పూచీకత్తు నేనే బాధ్యత: మీరు మా అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి. కామారెడ్డి పట్టణ అభివృద్ధికి నేనే పూచీకత్తుగా ఉంటాను. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో, పనులను పర్యవేక్షించడంలో నేను ముందుండి నడిపిస్తాను. అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. హస్తం గుర్తుకే మన ఓటు వేయండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. ఈ అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే, కామారెడ్డి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకు పోవాలంటే.చేతి గుర్తుకే మీ ఓటు వేసి మా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను. అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు

# 4వ వార్డులో బీజేపీ జోరు..
# గెలుపు దిశగా మంజుల నరసింహ రెడ్డి

**- ఇంటింటి ప్రచారంతో ప్రజల మనసు గెలుచుకుంటున్న బీజేపీ అభ్యర్థి**





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో బీజేపీ అభ్యర్థి బసంతపూర్ మంజుల నరసింహ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని వ్యూహాత్మకంగా కొనసాగిస్తున్నారు. స్థానిక సమస్యలను ప్రధాన అజెండాగా చేసుకుని, అభివృద్ధిపాలన అనే రాజకీయ నినాదంతో ముందుకు సాగుతున్న ఆమె ప్రచారం వార్డులో చర్చనీయాంశంగా మారింది. రోజువారీగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడటం, వారి సమస్యలను వినడం ద్వారా రాజకీయంగా విశ్వసనీయతను పెంచుకుంటున్నారు. తాగునీటి కొరత, అంతర్గత రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, డ్రైనేజీ సమస్యలు, వైద్యవిద్యా సదుపాయాల కొరతతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె ప్రాధాన్య అజెండాగా ప్రజల ముందుంచుతున్నారు. ఇవన్నీ పరిష్కరించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తానని హామీ ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్థానిక స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే తన రాజకీయ లక్ష్యమని ఆమె స్పష్టం చేస్తున్నారు. బీజేపీ పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన సాధ్యమని ప్రజలకు నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా చూస్తే, యువత, మహిళలు, వృద్ధులు బీజేపీ అభ్యర్థి వైపు ఆకర్షితులవుతుండటం ఆమెకు బలంగా మారింది. ప్రత్యర్థి పార్టీలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలుచుకుంటూ, స్థానిక అభివృద్ధి హామీలతో రాజకీయ ఆధిక్యం సాధిస్తున్నారు. మొత్తం మీద 4వ వార్డులో బీజేపీకి అనుకూల రాజకీయ వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో, బసంతపూర్ మంజుల నరసింహ రెడ్డి గెలుపు దిశగా దూసుకుపోతున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# భూ కబ్జాదారులను దోపిడీదారులను ఓడించండి
# నిజాయితీపరులు గెలిపించండి

- గత మున్సిపల్ పాలకులు 20 కోట్ల రూపాయలు దోచారు
- మున్సిపాలిటీ పేరున 100 రూపాయల కోట్ల అప్పు చేశారు
- అవినీతిపరులపై ఈడి, విజిలెన్స్ దాడులు చేయించా
- కామారెడ్డి మున్సిపల్ పై కాషాయ జెండా ఎగరేస్తాం
- కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 5** కామారెడ్డిలో మున్సిపాలిటీ పరిధిలో భూకబ్జాదారులను, దోపిడీ దారులను, సెటిల్మెంట్ గ్యాంగులని ఓడించాలని నిజాయితీపరులను గెలిపించాలని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. కామారెడ్డి 39, ఇతర వార్డులో గురువారం రాత్రి బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. కామారెడ్డి ప్రజలకు మాజీ ముఖ్యమంత్రిని ప్రస్తుత ముఖ్యమంత్రిని ఓడించిన చరిత్ర ఉందని ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలలో నిజాయితీపరులను గెలిపించాలని బిజెపి కాషాయ జెండాను మునిసిపాలిటీపై ఎగిరేల బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు 20 కోట్ల రూపాయలు దోచారని అవినీతి అక్రమాలు భూ కబ్జాలు ల్యాండ్ సెటిల్మెంట్లు, ఆస్తుల కబ్జా కోసం కుటుంబాలలో కలహాలు, దొంగ రిజిస్ట్రేషన్లు చేసి అడ్డగోలుగా సంపాదించారని అలాంటి భూకబ్జాదారులకు సెటిల్మెంట్ గ్యాంగులని దోపిడిదారులకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి మున్సిపాలిటీలో 100 కోట్ల రూపాయల అప్పులు చేశారని మున్సిపల్ను దివాళ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల వారికి మున్సిపాలిటీపై అవకాశం ఇస్తే ఒక్కో పార్టీ కి నలుగురు మున్సిపల్ చైర్మన్లు తయారవుతారని భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్మెంట్లు అవినీతి పనులు పెరిగిపోతాయని ప్రజలు పట్టణ ప్రజలు ఆలోచించి బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని గెలిపించాలని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి కోరారు. అవినీతికి తప్పుడు పనులకు నాసిరకం నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లు లీడర్ల పై ఈడి విజిలెన్స్ దాడులు చేయించి అవినీతి జరగకుండా కాపాడనని బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి చెప్పారు. రెండోసారి అవకాశం ఇస్తే 39 వ వార్డుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముప్పై తొమ్మిదో వాడు బిజెపి అభ్యర్థి మోటూరు శ్రీకాంత్ హామీ ఇచ్చారు. పట్టణవాసుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశానని మోటూరు శ్రీకాంత్ గుర్తు చేశారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మి, మళ్లీ మోసపోవద్దు

**- ఎమ్మెల్యే మాణిక్ రావు ఘాటు విమర్శలు...**





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేసింది. ఈ క్రమంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల ఇన్చార్జి దేవీప్రసాద్ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15వ వార్డు బసవేశ్వర్ స్ట్రీట్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మజకి, 28వ వార్డు అర్యనగర్లో అభ్యర్థి మడపతి శివకుమార్ స్వామికి మద్దతుగా ప్రజలను కలిసి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి ఇద్దరు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో అసాధ్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలయ్యాయని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోయి గోసపడే పరిస్థితి రాకూడదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పాలనలో జహీరాబాద్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రస్తుతం పరిస్థితి ప్రజలు గమనించాలని నేతలు అన్నారు. పరకాల పట్టణ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు కేవలం రంగులు వేసి వాటిని తమ పనులుగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. ప్రజలు ఇక మోసపూరిత రాజకీయాలను నమ్మే స్థితిలో లేరని, బీఆర్ఎస్ వైపే ప్రజాభిమానం ఉందని నేతలు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎప్పుడు దించేస్తామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీస్సులతో జహీరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# బచ్చుగూడలో బీఆర్ఎస్కు గట్టి ఎదురుదెబ్బ

**- కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కీలక నాయకులు**

**- అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ కాట శ్రీనివాస్ గౌడ్**





**బచ్చుగూడ వెలుతురు ఫిబ్రవరి 05:** ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని బచ్చుగూడ 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత భుజంగారెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ జంగారెడ్డి, ప్రముఖ నాయకులు కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, నవాబ్ గౌడ్, నాగార్జున రెడ్డి తదితరులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బచ్చుగూడ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా నిలబడి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, 15వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సరిత భుజంగారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు పరిష్కారం కాని వీధి దీపాల సమస్య, త్రాగునీటి సమస్య, మౌలిక వసతుల కొరత వంటి ప్రజా సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బచ్చుగూడ గ్రామ అభివృద్ధి, సంక్షేమం, నిజమైన ప్రజాపాలన కోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం మఠం శైలజ ఆనంద్



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05 :** సంగారెడ్డి జిల్లా :- అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మూడోవార్డు కాంగ్రెస్ అభ్యర్థి మఠం శైలజ ఆనంద్ అన్నారు. గురువారం నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు నగేష్ కుమార్ షెట్కార్ లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి ఇంటికి చేరుతున్నాయన్నారు. అందువల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించుకోవాలన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే మూడో వార్డు అభ్యర్థి మఠం శైలజ ఆనంద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్ డివిజన్ అభివృద్ధి పనులను పిపిటి రూపంలో ప్రజలకు చూపించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** బుధవారం రాత్రి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గత ఐదు సంవత్సరాలలో డివిజన్లో చేపట్టిన డెవలప్మెంట్ మరియు అభివృద్ధి పనులను పిపిటి రూపంలో హిమాయత్ నగర్ డివిజన్ ప్రజలకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ డిసిసి అధ్యక్షుడు ముఠారోహిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని అన్ని బస్తీలా వాసులు మరియు అపార్ట్మెంట్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ రెండేళ్లలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే

- పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయం
- ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేస్తారు జాగ్రత్త
- మున్సిపాలిటీలు బీజేపీకి అప్పగించండి. పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం
- మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి
- జమ్మికుంట రూపురేఖలు మార్చే బాధ్యత నాది
- ప్రజల ఆస్తులకు విలువ పెంచేలా చేస్తా
- నాయిని చెరువును అద్భుతంగా తీర్చిదిద్దుతా
- జమ్మికుంటను కూరగాయల హబ్ గా మారుస్తా
- నాకు దైవభక్తి ఎక్కువ... ఇక్కడ బొడ్రాయిని ఏర్పాటు చేస్తా
- కరీంనగర్ తరహాలో జమ్మికుంట స్టేషన్ ను ఆధునీకరిస్తా
- మాకు దొంగ హామీలు, మోసపు మాటలు రావు..
- మాట ఇస్తే... నెరవేర్చేదాకా విశ్రమించబోం
- మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే వరదలా నిధులు తీసుకొస్తా
- బీజేపీ అభ్యర్థులు గుణవంతులు, నిజాయితీపరులు.... వాళ్ల అభ్యర్థులు ధనవంతులు, అవినీతిపరులు
- ప్రజల కోసం మేం జైలుకు పోయినం.... వాళ్లు కబ్జాలు చేసి జైలుకు పోయారు
- బీజేపీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించండి
- జమ్మికుంట ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- జమ్మికుంట బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించిన కేంద్ర మంత్రి



**జమ్మికుంట వెలుతురు ఫిబ్రవరి 05:**
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయమని చెప్పారు. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, బీజేపీకి మున్సిపాలిటీలను అప్పగిస్తే పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.దమున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ఎన్నికల ఇంఛార్జ్ ఎర్రం మహేశ్ సహా స్థానిక నేతలంతా సభకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. జమ్మికుంట పట్టణం ఏళ్ల తరబడి ఇట్లనే ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే ఈ మున్సిపాలిటీ ఎందుకు అభివృద్ధి చేయలేదు. వాళ్లు ఓట్లు వేయించుకున్నారే తప్ప నయాపైసా అభివృద్ధి చేయలేదు. బీఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ కు ఓట్లేసినా చిల్లిగవ్వ రాలేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇయ్యలేదు సరికదా... మీరు కన్పిస్తే మీ మెడలో ఉన్న బంగారం కూడా గుంజుకుపోయే పరిస్థితి వచ్చింది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జమ్మికుంట మున్సిపాలీకి ఏమిచ్చారు....గాడిద గుడ్డు ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీని ఆదరించారు. మేం వెంటనే ప్రధాని వద్దకు పోయి పంచాయతీలకు రూ.259 కోట్లు తీసుకొచ్చినం. ఇయాళే విడుదలైనయ్. జమ్మికుంట మున్సిపాలిటీలో బీజేపీ గెలవకపోయినా పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చిన. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 8 కోట్ల 23 లక్షలు... అమ్రుత్ ద్వారా 33 కోట్లు... స్వనిధి ద్వారా 4వేల 587 మందికి 8 కోట్ల 45 లక్షలు ఇచ్చినం. మొన్ననే ఖేలో ఇండియా ద్వారా సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం 6 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే పిల్లలందరికీ ఉచితంగా సైకిళ్లు ఇచ్చిన. పరీక్ష ఫీజు చెల్లించిన. సీఎస్సార్, ఎంపీ లాడ్స్ నిధులతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి జమ్మికుంట ఆసుపత్రికి రెండు కోట్లతో మెడికల్ ఎక్విప్ మెంట్స్ తీసుకొచ్చిన. కానీ డాక్టర్లు, ఆశించిన సిబ్బంది మాత్రం లేకపాయే. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. మున్సిపాలిటీలు ఈ రోజు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయంటే ప్రధానీ మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే... బీజేపీకి చైర్మన్ పీఠం అప్పగించండి జమ్మికుంటలోని నాయిని చెరువు ను రిజర్వాయర్ చేసి బోటింగ్ (పడవ ప్రయాణం) ఏర్పాటు చేస్తా.. అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత నేను చూసుకుంటా. జమ్మికుంట ప్రజల ఆస్తులకు విలువ పెరిగేలా చేస్తా. జమ్మికుంట వ్యాపార కేంద్రమైనప్పటికీ కొంతమంది పట్టణంలో భూలక్ష్మి మహాలక్ష్మి (బొడ్రాయి) లేనందుకు వ్యాపారాలు దెబ్బతింటున్నాయని బాధపడుతున్నారు. మాకు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని అప్పగిస్తే బొడ్రాయిని ఏర్పాటు చేసే బాధ్యత నాది. జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కరీంనగర్ మాదిరిగా అద్భుతంగా ఆధునీకరిస్తా. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్ సహా అన్ని సదుపాయాలు కల్పిస్తా. జమ్మికుంట ను వ్యాపార, కూరగాయల హబ్ గా మారుస్తా. పట్టణంలో కిరాయికి ఉండి మరియు ఇల్లు లేకుండా నివాసం ఉంటున్న వారి ఇంట్లో మరణం సంభవిస్తే పెద్దకర్మ నిర్వహించే వరకు సముదాయం (గృహం) నిర్మించి కార్యక్రమాలు జరిపించేలా కృషి చేస్తా.

జమ్మికుంట పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటర్నల్ రోడ్లు నిర్మించి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తా. లోతట్టు ప్రాంతాలలో(హౌసింగ్ బోర్డ్, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ ఏరియాలో) మురికి నీరు కాల్వ ప్రాబ్లం లేకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేస్తా. జమ్మికుంటను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా. కేంద్ర నిధులు తీసుకొచ్చి అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తా. పీఎం ఆవాస్ యోజన నిధులు తెచ్చి పేదలందరికీ ఇండ్లు ఇప్పించేందుకు క్రుషి చేస్తా. మాకు మోసాలు చేయడం రాదు. దొంగ హామీలివ్వడం చేతకాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపు మాటలు నమ్మి మీరు మోసపోయారు. అందుకే మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేలు, నిరుద్యోగ భ్రుతి ఇయ్యలే. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఏమిచ్చారు? గాడిద గుడ్డు తప్ప. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయం. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేస్తారు జాగ్రత్త. రెండేళ్లలో ఏమీ చేయని కాంగ్రెస్ నేతలు... మళ్లీ మోసపోయి ఓట్లేస్తే మీ బతుకులు బర్బాద్ అవుతాయి. కలిసికట్టుగా ఒక నిర్ణయం తీసుకుని నిధులు తీసుకొచ్చే బీజేపీకే మున్సిపాలిటీలు అప్పగించాలని కోరుతున్నా. పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. బీజేపీ అభ్యర్థులు గుణవంతులు, నిజాయితీపరులు.... వాళ్ల(కాంగ్రెస్, బీఆర్ఎస్) అభ్యర్థులు ధనవంతులు, అవినీతిపరులు. ప్రజల కోసం మేమంతా జైలుకు పోయినం.... వాళ్లు కబ్జాలు చేసి జైలుకు పోయారు. అందుకే మంచి పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని రెండు చేతులెత్తి మొక్కుతున్నా. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. జమ్మికుంటను అన్ని విధాలా అభివృద్ధి తీరుస్తా.


## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 5:**
ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎన్నికల పరిశీలకుడు మయాంక్ మిట్టల్ సూచించారు. గురువారం, ఎన్నికల పరిశీలకుడు మయాంక్ మిట్టల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి శంకర్‌పల్లి మునిసిపాలిటీలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ మరియు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకుడు మయాంక్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శంకర్‌పల్లి మునిసిపాలిటీకి సంబంధించిన ఏర్పాట్లను, ఎన్నికల సామాగ్రిని పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్ నుంచి ఎన్నికలకు సంబంధించిన స్టేషనరీ, ఇతర వస్తువులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ జరిగిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, పాఠశాలను పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంపిణీ ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, కౌంటింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ వివరించారు. కలెక్టర్ వెంట శంకర్ పల్లి తహశీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## రాజకీయ కక్షతో క్రిమినల్ కేసులు

- కేసులు కొట్టేయాలంటూ హైకోర్టులో అంబటి పిటిషన్




**అమరావతి,ఫిబ్రవరి 5( వెలుతురు):**
మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. ఃరాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని రాంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.

## రేవంత్ రెడ్డి....శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?

- కరీంనగర్ కు రూ.1400 కోట్లు విడుదల చేశానని చెప్పడం పెద్ద జోక్
- రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు నయాపైసా ఇయ్యలే
- నన్ను కోసినా నయాపైసా లేదని చెప్పిన రేవంత్ రెడ్డి ఎన్నికలొస్తున్నయని అబద్దాలాడుతున్నరు
- దొంగ మాటలతో కొంపలు ముంచే సీఎం మాటలు నమ్మి మోసపోకండి
- సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?
- కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా?
- అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?
- మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం
- మున్సిపల్ ఎన్నికలైపోగానే ఇంటి పన్నులు, నల్లా ఛార్జీలు పెంపు తథ్యం
- పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే...రోడ్డుపై నడిస్తే కూడా పన్ను వేస్తారు జాగ్రత్త
- కమలం లక్ష్మీ అమ్మవారి పువ్వు.. స్వస్తిక్ శుభసూచికం...
- బ్యాలెట్ లో పువ్వుపై స్వస్తిక్ గుర్తు గుద్దితే అన్నీ శుభ సూచకాలే




**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 05:**
కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదు'అని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. "రేవంత్ రెడ్డిగారు... మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి... కేసీఆర్





కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే... ఆ ట్రాప్ లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం"అని అన్నారు.
కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్ ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా... ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆరోపించారు.
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బొమ్మకల్ అంబేద్కర్ విగ్రహంవద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. 6, 34 డివిజన్ల అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇయాళ కరీంనగర్ కు వచ్చారు. ఆయన ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? ...
కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1500 కోట్లు తెచ్చిన. ఏయే పనులు చేశానో వివరాలతోసహా బుక్ లెట్ ప్రింట్ చేయించి ఇంటింటికీ పంపుతున్నా. మొన్నటికి మొన్న నీళ్ల కోసం రూ.134 కోట్లు తెచ్చిన. ఇదిగాకుండా కార్పొరేషన్ కు మరో రూ.50 కోట్లు తెచ్చిన.
ఇయాళ కరీంనగర్ కు వచ్చిన రేవంత్ రెడ్డి వచ్చి బండి సంజయ్ 7 రూపాయలైనా తెచ్చాడా? అని అడుగుతున్నడు... నేను చేసిన అభివృద్ధి, తెచ్చిన నిధుల వివరాలన్నీ బుక్ లెట్ రూపంలో మీ ఇంటికి పంపుతున్నా. సచివాలయానికి పంపుతున్నా. చదువుకోవాలి.
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా ఇయ్యని రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చినట్లు చెప్పడం విడ్డూరం. అంతేగాకుండా కరీంనగర్ ను వరంగల్ ను జంటనగరాలుగా మారుస్తానని, డంప్ యార్డ్ ను తరలిస్తానని చెప్పడం పెద్ద జోక్.
రేవంత్ రెడ్డికి దమ్ముంటే.... కరీంనగర్ కు రెండేళ్లలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలి.
ఇయాళ రేవంత్ రెడ్డి వస్తే, ఎల్లుండి ఆయన అన్న అసదుద్దీన్ ఒవైసీ వస్తున్నడు. ఇద్దరూ మాట్లాడుకునే వస్తున్నరు. నేను అభివృద్ధి పేరుతో ఎన్నికల్లోకి వస్తున్నా. వాళ్లు మతం పేరుతో రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలనుకుంటున్నరు. పొరపాటున మీరు కాంగ్రెస్ కు ఓట్లేస్తే అభివృద్ధి ఆగిపోతుంది.
అవినీతి కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని రేవంత్ రెడ్డి మమ్ముల్ని అడగడం ఆశ్చర్యంగా ఉంది. మా భుజం మీద తుపాకీ పెట్టి కాలుస్తామంటే ఆ ట్రాప్ లో పడటానికి మేం సిద్ధంగా లేం. అంత అమాయకులం కాదు. రేవంత్ రెడ్డికి రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి... కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే... ఆ ట్రాప్ లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం.
కమలం లక్ష్మీ అమ్మవారి పువ్వు. ధన లక్ష్మీ. స్వస్తిక్ అంటే శుభ సూచకం. రేపు పోలింగ్ నాడు బ్యాలెట్ పేపర్ పై స్వస్తిక్ గుర్తు గుద్దితే అమ్మవారికి మీరు పువ్వు సమర్పించినట్లు. మీకు అన్ని శుభాలే కలుగుతాయి. పొరపాటున కాంగ్రెస్ హస్తం గుర్తుపై గుద్దితే అదే చేయి మీ పాలిట భస్మాసుర హస్తమవుతుంది. షెడ్డుకు పోయిన కారుకు ఓటేసి దండుగ.

# నేను రూ.134 కోట్ల నిధులు తెస్తే...
# నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థులు




**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 05:**
కరీంనగర్ కార్పొరేషన్ కు నిరంతరాయంగా నీళ్లను అందించేందుకు కేంద్రం నుండి రూ.134 కోట్లను తీసుకొస్తే... బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు ఆ నీళ్లను కూడా అందించలేకపోయాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. డంప్ యార్డ్ తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు తెస్తే ప్రస్తుత పాలకులు డంపింగ్ యార్డును కూడా తరలించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ను గెలిపిస్తే...కబ్జాలు చేసి జైలు పాలయ్యారని, కాంగ్రెస్ ను గెలిపిస్తే... రెండేళ్లుగా కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యడం లేదని విమర్శించారు. పొరపాటున ఆ రెండు పార్టీలకు ఓట్లేస్తే పన్నులు పెంచి జనం నడ్డి విరుస్తారని హెచ్చరించారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తెస్తానని, కరీంనగర్ కు నిరంతరాయంగా నీళ్లిస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ స్థలం కోసం తీర్మానం చేయడంతోపాటు డంపింగ్ యార్డును సైతం తరలిస్తానని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజున బొమ్మకల్, క్రిష్ణానగర్, గాంధీ బొమ్మ, సీతారాంపూర్ హనుమాన్ చౌరస్తా ప్రాంతాల్లో 6, 34, 54, 53, 65,1, 23 డివిజన్ల అభ్యర్థులు మేకల వెంకటేశ్, ఎలగందుల నందకుమార్, గొట్టిముక్కల ఉమా వెంకటరమణ, కొంపెల్లి శ్వేత

- రూ.50 కోట్లు తెస్తే డంపింగ్ యార్డును తరలించకలేకపోతున్నరు
- బీఆర్ఎస్ ను గెలిపిస్తే...కబ్జాలు చేసి జైలు పాలయ్యారు
- కాంగ్రెస్ ను గెలిపిస్తే... రెండేళ్లుగా కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలే
- ఆ రెండు పార్టీలకు ఓట్లేస్తే పన్నులు పెంచి జనం నడ్డి విరుస్తారు
- మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తెస్తా
- కరీంనగర్ కు నిరంతరాయంగా నీళ్లిస్తా... డంపింగ్ యార్డును తరలిస్తా
- పన్నులు పెంచకుండా కరీంనగర్ లో అభివృద్ధిని కొనసాగిస్తా
- బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే జాగాలిప్పిస్తారు...ఇండ్లు కట్టిస్తారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే... మీ జాగాలను కబ్జా చేస్తారు
- మేం అభివృద్ధి నినాదం తో ఓట్లు అడుగుతున్నాం
- వాళ్ళు మతం పేరుతో రెచ్చకొట్టి లబ్ది పొందాలనుకుంటున్నారు
- ఇయాల రేవంత్ రెడ్డి వస్తే, రేపు ఓవైసీని తీసుకొచ్చి రెచ్చగొడుతున్నారు
- ఆలోచించి ఓటేయండి...బీజేపీని ఆశీర్వదించండి
- బొమ్మకల్, క్రిష్ణానగర్, గాంధీ బొమ్మ, సీతారాంపూర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

రమణ్ కుమార్, కమటం తిరుపతి, బారి అపర్ణ, పాదం శివరాజ్ లను గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

**బొమ్మకల్ లో.....**

మినీ బంజర హిల్స్ లో ఉండాల్సిన బొమ్మకల్ అనాథగా మారడానికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసలు ఎన్నడు



పట్టించుకున్న పాపాన పోలేదు. బొమ్మకల్ గ్రామపంచాయతీ ద్వారా రూ. 50 కోట్ల వరకు ఆదాయం వస్తుంటే...గత పాలకులు ఈ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలిపినా ఎన్నడూ పట్టించుకోలేదు. బైపాస్ రోడ్డులలో గతంలో ఎప్పుడూ రాత్రివేళ ప్రమాదాలు జరిగేది. ఈ ప్రాంత ప్రజలు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ ముప్పును నివారించేందుకు.. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాజీవ్ రహదారి దారిపొడుగున సెంట్రల్ లైటింగ్ సిస్టం ను నేను ఏర్పాటు చేయించాను. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే.. మీ ఇంటి పన్నులు కూడా పెంచి మిమ్మల్ని దివాలా తీస్తారు. ఇంటి పన్ను పెరగదు ఇక్కడ అభివృద్ధి జరగాలంటే మా అభ్యర్థిని గెలిపించండి.

**క్రిష్ణా నగర్ లో....**

యజ్ఞ వరాహ స్వామి టెంపుల్ ఏరియా, కాపు వాడ, కృష్ణానగర్ లలో ఈరోజు రోడ్లు మనం నడిచేందుకు వీలుగా ఉన్నాయి.. వాహనాలు వెళ్లేందుకు సులువుగా ఉన్నాయంటే.. దానికి కారణం కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ నిధులే.. నేను రూ.134 కోట్ల నిధులు తెస్తే... నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు. కేంద్రం నుండి రూ.50 కోట్లు తెస్తే డంపింగ్ యార్డును తరలించకలేక పోతున్నరు. మీరు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపిస్తే...కబ్జాలు చేసి జైలు పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే... రెండేళ్లుగా కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలేకపోయారు. ఆ రెండు పార్టీలకు ఓట్లేస్తే పన్నులు పెంచి జనం నడ్డి విరుస్తారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తెస్తా. కరీంనగర్ కు నిరంతరాయంగా నీళ్లిస్తా... డంపింగ్ యార్డును తరలిస్తా. పన్నులు పెంచకుండా కరీంనగర్ లో అభివృద్ధిని కొనసాగిస్తా. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే జాగాలిప్పిస్తారు...ఇండ్లు కట్టిస్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే... మీ జాగాలను కబ్జా చేస్తారు. ఆలోచించి ఓటేయండి...బీజేపీని ఆశీర్వదించండి

**గాంధీ రోడ్డులో....**

గాంధీ రోడ్డు, వైశ్య భవన్, రాజీవ్ చౌక్ ,వీక్లీ మార్కెట్, నాక చౌరస్తా అశోక్ నగర్ ఈ ప్రాంతంలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగవడానికి కేంద్ర ప్రభుత్వం నిధులే కారణం. బొమ్మ ఎంకన్న ఇంటి వరకు రోడ్డు అప్పుడు ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉందో ఒకసారి ఆలోచించండి. ఇప్పుడున్న ఈ గాంధీ జంక్షన్ కూడా స్మార్ట్ సిటీ నిధులతోనే సుందరంగా తీర్చిదిద్దాము. నగరం నగడి బొడ్డున ఉన్న ఈ అశోక్ నగర్ సాయి నగర్ శర్మ నగర్ సాయి నగర్ లో మంచినీటి సౌకర్యం విషయంలో కొంత ఇబ్బంది ఉందని నా దృష్టికి వచ్చింది. కరీంనగర్ మేయర్ గా బిజెపి అభ్యర్థి ఎన్నికైన కొన్ని నెలల్లోనే ఇక్కడ తాగునీటి ఇబ్బంది తీరుస్తాను. ప్రస్తుతం దినం తప్పించి దినం వస్తున్న నీళ్లను ప్రతినిత్యం అందే విధంగా చొరవ చూపిస్తాను.. అమృత్ 2.0 కింద 147 కోట్లు నగరానికి వచ్చాయి అందులో పైప్ లైన్ లో రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుంది అది పూర్తవ్వగానే తాగునీటికి కటకటా లేకుండా. పోతుంది. ఇక అన్నింటికన్నా ముఖ్యంగా కార్ఖానా గడ్డ హైస్కూల్లో సుమారు 1000 మంది పేద విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఉచితంగా సైకిళ్లను ఇచ్చాను. అంతేకాకుండా కార్పొరేట్ స్కూల్ మాదిరిగా డిజిటల్ స్మార్ట్ బోర్డులను ఏర్పాటు చేసి వాళ్లకు విద్య బోధన అందిస్తున్నాం. పిల్లలందరూ ట్యాబు ల్యాప్టాప్లను యూస్ చేసి చదువుకుంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడి లేనివిధంగా ఇక్కడ ప్రభుత్వ విద్యార్థులకు అది నేను కేంద్ర ప్రభుత్వం నిధులను అందించడం ఆనందంగా ఉంది. మేం అభివృద్ధి నినాదం తో ఓట్లు అడుగుతున్నాం. వాళ్ళు మతం పేరుతో రెచ్చకొట్టి లబ్ది పొందాలనుకుంటున్నారు. ఇయాల రేవంత్ రెడ్డి వస్తే, రేపు వాళ్ళ అన్న ఓవైసీని తీసుకొచ్చి రెచ్చగొట్టపోతున్నారు.

**సీతారాంపూర్ లో...**

సీతారాంపూర్ ఆరేపల్లి ఈ ప్రాంతంలో గతంలో ఉన్న మాజీ సర్పంచులు మాజీ కార్పొరేటర్లు అసలు అభివృద్ధిని పట్టించుకోలేదు. వాళ్ల స్వలాభం కోసమే ఆ పదవుల్ని మీ అందరి ఓట్ల ద్వారా అందుకున్నారు. కానీ ఇక్కడ ప్రజలకు వాళ్ళు ఒరగబెట్టింది ఏమీ లేదు. భూ దందాలతో రెచ్చిపోయారు అందిన జానేడు జాగను కూడా ఆక్రమించుకున్నారు. ఆరేపల్లి సీతారాంపూర్ లో ప్రస్తుతం తాగునీటి పైప్లైన్ల పనులు జరుగుతున్నాయి. అవన్నీ అమృత్ 2.0 కింద రూపాయలు 147 కోట్లతో కేంద్ర ప్రభుత్వం వచ్చిన పైసలతోనే జరుగుతున్నాయి. ట్యాంకులు, పైప్ లైన్లు రిజర్వాయర్లు, సంపొజులు కడుతున్నారు. అవన్నీ మోది గారు ఇచ్చిన పైసలే.. వాళ్ళ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే.. మేము ప్రజల దాహార్తిని తీరుస్తున్నాం. నిధులు నిధులు ఇచ్చి నీళ్ల తాగించేది మేము. భయపెట్టి భూదందాలు చేసేది వాళు.. పేదల పక్షాన కొట్లాడేది మేము... మా వాళ్లు గరీబోళు....వాళ్లలో కొందరు గలీజోళ్లు.. బోత్ ఆర్ నాట్ సేమ్. కరీంనగర్ లో బిజెపి జోష్ ని చూసి కరీంనగర్ లో ఒక నాయకుడికి హైబీపీ వచ్చిందట. మరొక నాయకుడికి లోబీపీ వచ్చిందట. కట్టు కథలు చెప్పుట్ల.. హామీల కోతలు కోసుట్ల కాంగ్రెస్ వాళ్ళు ధీరులు.. బురిడీ కొట్టించడంలో, భూములు కబ్జాలు చోట్ల.. ప్రజల పైసలు మింగుట్ల.. బి ఆర్ ఎస్ వాళ్ళు శూరులు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాళ్ల చంద్రకళ గడప గడప ప్రచారం జోరుగా సాగుతుంది

- ఇబ్రహీంపట్నం 1వ వార్డులో నన్ను ఆదరించి గెలిపిస్తే వార్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచే స్తాం
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 1వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాళ్ల చంద్రకళ





**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 5:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ1వవార్డుకౌన్సిలర్ అభ్యర్థి తా ళ్లచంద్రకళ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 1వ వార్డులో ప్రతి గడపగడపకువెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి నన్ను కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రచారంజోరుగా నిర్వహించారు ఈసందర్భంగా 1వ వా ర్డు కౌన్సిలర్ అభ్యర్థి తాళ్ల చంద్రకళ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వపాలనలో కేసీఆర్ గా రి నాయకత్వంలోనే ఇబ్రహీంపట్నం అనేక రకాలుగా అభివృద్ధి చెందింది అనిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చిమేమే అభివృద్ధి చేస్తున్నాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని అన్నారు గత ప్రభుత్వం మొదలు పెట్టిన అభివృద్ధి పథకాలే కొనసాగిస్తున్నారు తప్ప కొత్తగా ఇబ్రహీంపట్నంమున్సిపాలిటీ లో చే సింది ఏమీ లేదు అనిఅన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ తరుపున కౌన్సిలర్ గా పోటీ చేయడం నాకుచాలా గర్వంగా ఉంది అని అన్నారు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 1వ వార్డు ప్రజలునన్ను ఆదరించి కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూఅందుగా ఉం టూ ప్రజ సమస్యల పరిష్కారంకోసం పనిచేస్తాను వార్డుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఒక ఆదర్శ వార్డుగాతీర్చిదిద్దుతాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను ప్రజలకు సేవ చేస్తాను అని అన్నారు ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దడ పుట్టిస్తున్న పులి సంచారం

**ఆవుదూడలపై దాడిలో మూడు మృతి**

**పులిని బంధించేందుకు మాటువేసిన అధికారులు**

**రాజమండ్రి,ఫిబ్రవరి5 ( వెలుతురు):**
రాజమండ్రి సమీప గ్రామాల్లో పెద్దపులి హడలెత్తిస్తోంది. రోజుకో ప్రాంతం తిరుగుతూ స్థానికులను వణికిస్తోంది. తాజాగా.. రాజనగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలో తెల్లవారు జామున పెద్ద పులి ఆవుపై దాడి చేసి చంపేసింది. ఈ ఘటనతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పంతం సత్యనారాయణ అనే రైతుకు చెందిన ఆవుపై గురువారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. ఈ పులి.. నామవరం అక్కమ్మతల్లి కొండప్రాంతం నుంచి దిశ మార్చుకుని పుణ్యక్షేత్రం వైపు వచ్చింది. బుధవారం రాత్రి నామవరం వద్ద బైక్‌పై వెళ్తున్న వారికి కనిపించి, ఆ తర్వాత ఆయిల్ పామ్ తోటల్లోకి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. తాజాగా ఆవుదూడలపై పెద్దపులి దాడి చేసి చంపేసింది. ఈ ఘటనలో ఒక ఆవుతో పాటు మూడు ఆవు దూడలూ మృతిచెందాయి. జీ.ఎర్రంపాలెంలో ఆవు దూడలు మృతిచెందిన ప్రాంతం వద్ద పులి ఆచూకీ కోసం అటవీశాఖ అధికారులు గాలిస్తున్నారు. పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అటవీ సిబ్బంది సహా మత్తు వైద్యులు, పోలీసులు చేరుకున్నారు. ప్రత్యేక బృందం పులికి మత్తుమందు ఇచ్చేందుకు గన్‌లు సిద్ధం చేసుకున్నారు. రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రం గ్రామంలో పెద్ద పులి సంచారం భయాందోళనలు సృష్టిస్తోంది. ఇప్పటికే పెద్ద పులిని బంధించేందుకు ఢిల్లీలోని నేషనల్ టైగర్ అథారిటీతో సహా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అటవీశాఖ అధికారులు అనుమతులు తీసుకున్నారు. పులిని బంధించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పెద్ద పులి సంచారం నేపథ్యంలో గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సూచించారు. ప్రజలు రాత్రి బయటకు రాకూడదని అటవీశాఖ అధికారులు సూచించారు. పొలాలకు వెళ్లే సమయంలో ఒంటరిగా వెళ్లవద్దని తెలిపారు. పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖకు సమాచారం అందించాలని సూచించారు. అటవీశాఖ, స్థానిక పోలీసులు గస్తీ పెంచుతూ, గ్రామంలో భద్రతా చర్యలు కొనసాగిస్తున్నారు.

# కరీంనగర్‌కు రింగ్ రోడ్డు నిర్మిస్తాం

- కరీంనగర్, వరంగల్‌లను జంట నగరాలుగా తీర్చిదిద్దుతాం
- గోదావరి పుష్కరాల్లో బాసర నుంచి భద్రాద్రి వరకు అభివృద్ధి
- రామడుగులోఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- కరీంనగర్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన



**కరీంనగర్,ఫిబ్రవరి 5( వెలుతురు):**
కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. 2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయి.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తాం అని సిఎం అన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతాం అన్నారు.



మేడారం సమ్మక్క– సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని అంటూ.. పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషీ.. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం. వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం అని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులోఅడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన– ప్రగతి బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సర్వం కోల్పోయినా.. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని అన్నారు. పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నారు. పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వలేదు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నాం రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్.. అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం.

సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచితసౌకర్యం అందించాం అన్నారు. పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లోమోదీ ఏం చేశారో చర్చిద్దాం రండి? రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయ్ అని సిఎం అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచాం. చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నాం. రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశాం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశాం. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాం. వ రి వేస్తే ఉరి అనిమీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుంది. వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నాం.. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు.మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లలో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశాం.రెండేళ్లలో రూ.27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడని ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్, డీఎంకే మధ్య గ్యాప్



**చెన్నై, ఫిబ్రవరి5( వెలుతురు:**
తమిళనాడు రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ రకరకాల సమీకరణాలు వెలుగులోకి వస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో ప్రస్తుతం డీఎంకే అధికారంలో ఉంది. స్టాలిన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. డీఎంకే పార్టీ కాంగ్రెస్ లీడ్ చేస్తున్న ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉంది. త్వరలో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీకి కాంగ్రెస్ మద్దతు పలుకుతోంది.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ పరాశక్తి సినిమా తమిళనాడు రాష్ట్రంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీ మధ్య చిచ్చు పెట్టినట్టు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి జరిగిన ఒక సంఘటన ఇప్పుడు ఆ రాష్ట్రంలో సంచలనంగా మారింది. తమిళనాడు రాష్ట్రంలో 1965లో హిందీ వ్యతిరేక పోరాటం జరిగింది. నాడు ఆ పోరాటాన్ని అన్నాదురై చేపట్టారు. హిందీ వ్యతిరేక ఉద్యమం జరుగుతున్నప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. నాడు ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ కొనసాగుతున్నారు.తమిళనాడులో డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వలేదు. తమకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదనే అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి తమిళనాడులో లేదు. ఎందుకంటే గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకేకు బంపర్ మెజారిటీ వచ్చింది. ఏదోకూటమిలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీతో డిఎంకె దోస్తీ కొనసాగించింది. అందువల్లే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు డీఎంకే మంత్రి పదవులు ఇవ్వలేదు.ఇటీవల సంక్రాంతి కానుకగా తమిళనాడు రాష్ట్రంలో పరాశక్తి అనే సినిమా విడుదలైంది. ఆ సినిమాలో శివ కార్తికేయన్ హీరోగా నటించాడు. ఆ సినిమాలో అంశాలు వివాదాస్పదంగా మారాయి. ఇటీవల బడ్జెట్ కు సంబంధించి ఓ న్యూస్ ఛానల్ లో చర్చ నడిచినప్పుడు.. పరాశక్తి సినిమా చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా డిఎంకే సంబంధించిన ఓ నాయకుడు హిందీ వ్యతిరేక ఉద్యమం గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలో ఆ న్యూస్ ప్రజెంటర్ కల్పించుకొని నాడు డీఎంకే హిందీ వ్యతిరేక ఉద్యమం చేసినప్పుడు కేంద్రంలో అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీ కదా అని అన్నారు. దీంతో డీఎంకే నాయకుడికి మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు ఇక పరాశక్తి సినిమా లో చూపించిన కొన్ని సన్నివేశాలు కాంగ్రెస్, డీఎంకే మధ్య విభేదాలను పెంచినట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీలో చాలామంది నాయకులు విజయ పార్టీతో గుర్తుపెట్టుకోవాలని సూచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాల్సి ఉందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.


# జగన్ కు జాతీయ స్థాయిలో ఎవరు..



**విజయవాడ, ఫిబ్రవరి5( వెలుతురు:**
ఏపీలో(కక్షపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో పోరాటం చేయాలని భావిస్తోంది. ఈరోజు ఆ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలిపారు. ఏపీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. మరోవైపు జాతీయస్థాయిలో ఉద్యమించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. పార్టీ నేతలతో ఈరోజు కీలక చర్చలు జరిపారు. రేపు గుంటూరు వెళ్లి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. శుక్రవారం మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వెళ్ళనున్నారు. అయితే జాతీయస్థాయిలో టిడిపి కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టాలని చూస్తున్నారు జగన్. అన్ని రాజకీయ పార్టీలను కలవాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో కలిసి వచ్చే పార్టీలు ఏవి? అనే ప్రశ్న వినిపిస్తోంది. ఇప్పటివరకు బిజెపి అడిగిందే తడువుగా అన్ని రకాల సాయం అందిస్తూ వచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు అదే బిజెపి భాగస్వామ్యంతో నడుస్తున్న కూటమి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడుతున్నారు. దీంతో జాతీయస్థాయిలో కలిసి వచ్చే పార్టీలు ఏవి అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోందికూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో ఇదే మాదిరిగా జగన్మోహన్ రెడ్డి) ఢిల్లీలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. దీక్ష కూడా చేశారు. ఆ సమయంలో ఇండియా కూటమి తరపున చాలా పార్టీలు వచ్చాయి. యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఒకటి రెండు పార్టీలు తమ ప్రతినిధులను పంపించాయి. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఇండియా కూటమి వైపు చారకపోయినా జాతీయస్థాయిలో ఇతర పార్టీలతో స్నేహం చేస్తారని అంతా భావించారు. అయితే ఇండియా కూటమి పార్టీలతో స్నేహం చేస్తే బిజెపికి కోపం వస్తుందని భావించి వెనక్కి తగ్గారు. అందుకే ఇప్పుడు ఆ పార్టీలన్నీ జగన్మోహన్ రెడ్డికి వచ్చి మద్దతు తెలుపుతాయా? ఆ ఛాన్స్ ఉందా? అనేది మాత్రం తెలియడం లేదు.దమొన్నటి ఎన్నికల ఫలితాల వరకు జగన్మోహన్ రెడ్డి కి జాతీయస్థాయిలో మంచి ఇమేజ్ ఉండేది. ఎందుకంటే పార్టీ ఆవిర్భావం తర్వాత 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో 67 స్థానాలతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో ఏకంగా ప్రభంజనం సృష్టించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 175 సీట్లకు గాను 151 చోట్ల భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రత్యేక స్థానం సంపాదించారు. కానీ అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం కావడంతో.. జగన్ పై ఉన్న అంచనాలు తప్పాయి. ఆయన ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని జాతీయ పార్టీలు గుర్తించాయి. కేవలం చరిష్మపై ఆధారపడి ఆయన పార్టీని నడుపుతున్నారే తప్ప.. విధానపరమైన నిర్ణయాలు కానీ.. సిద్ధాంతాలు కానీ పట్టించుకోరు అన్న విమర్శ ఆయనపై ఉంది. అందుకే ఈసారి జాతీయస్థాయిలో ఉద్యమిస్తామని చెబుతున్న జగన్మోహన్ రెడ్డికి.. ఇతర పార్టీల మద్దతుపై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో??

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి
- శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు
- తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కనీస పాశ్చాత్తాపం లేకుండా విమర్శలు
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం
- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ





అమరావతి,ఫిబ్రవరి 5 : తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం అని చంద్రబాబు అన్నారు.

# ప్రధానపార్టీలకు రెబల్స్ టెన్షన్




**అదిలాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు అభ్యర్థుల్లో వేడిని రేకిత్తిస్తున్నాయి. జిల్లాలోని కార్పొరేషన్ తో పాటు నాలుగు మున్సిపాలిటీల్లోని 149 వార్డులకు 1061 మంది అభ్యర్థుల లో 368 మంది విత్ డ్రా కాగా 693 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మరోవైపు ఇండిపెండెంట్ల రూపంలో ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద ఎక్కువగా ఉండటంతో ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఓట్లు చీల్చితే ఇతరులకు లబ్ధి చేకూరే అవకాశం ఉండటం తో రాత్రిళ్లు రెబల్స్‌ను బుజ్జగించి తమకు సపో ర్టు చేయమని బతిమిలాడుతున్నారు. జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్, బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సి పాలిటీల్లోని 149 స్థానాలకు 1061 మంది అభ్యర్థులు 1177 నామినేషన్లు ఆమోదం పొం దాయి. మంగళ వారం బీ ఫారంల అందజేత, విత్ డ్రాల అనంతరం ప్రధాన పార్టీల నుంచి రెబల్ గా వేసిన అభ్యర్థులు, బీ ఫారంలు ఇవ్వని అభ్యర్థులంతా ఇండిపెండెంట్లుగా బరి లో ఉన్నారు. ఇండిపెండెంట్ల సంఖ్య 135 నుంచి 168 (మంచిర్యాలలో 18 మంది, బెల్లంపల్లిలో 66, చెన్నూర్ లో 38, క్యాతనపల్లిలో 35, లక్షెట్టిపేటలో 11) కి పెరిగింది.ఈ ఎన్నికలలో రెబల్స్ ప్రభావం అధికార పార్టీ అభ్య ర్థులపైన పడే అవకాశం ఎక్కువ ఉండనుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కార్పోరేషన్, మున్సిపాలిటీల్లో కాం గ్రెస్ నుంచి 148 మంది, బీఆర్ఎస్ నుంచి 139 మంది, బీజేపీ నుంచి 132, ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ (ఏఐఎఫ్బీ) నుంచి 28, బీఎస్పీ నుంచి 18, సీపీఐ నుంచి 17, జనసేన పార్టీ నుంచి 16,ఆప్ నుంచి తొమ్మిది, సీపీఎం నుంచి ఆరుగురు, ఏఐఎంఎం నుంచి నలుగురు, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఎనిమిది మంది పోటీ చేస్తుండగా ఇం డిపెండెంట్లు 168 మంది బరిలో నిలబడ్డారు. మంచిర్యాలలో 60 డివిజన్‌లు ఉండగా కేవ లం 18 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తుండగా బెల్లంపల్లిలో అత్యధికంగా 66 మంది, చెన్నూర్‌లో 38, క్యాతనపల్లిలో 35, లక్షెట్టిపేటలో 11 మంది పోటీపడుతున్నారు.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు 362 మంది నామినేషన్లు వేసి 122 మంది విత్ డ్రా చేసుకోగా 240 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 59 మంది, బీఆర్ఎస్ నుంచి 58, బీజేపీ నుంచి 58, ఆప్ నుంచి 8 మంది, బీఎస్పీ నుంచి ఏడుగురు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి రెండు, ఏఐఎఫ్బీ నుంచి 18, సీపీఐ నుంచి ఒకరు, జనసేన నుంచి నలుగురు, ఇత ర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఐదుగు రు, ఇండిపెండెంట్లు 18 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు 252 మంది అభ్యర్థులు నామినేషన్ వేసి 79 మంది విత్ డ్రా అయ్యారు. ప్రస్తుతం పోటీలో 173 మంది ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 34 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుంచి 34, బీజేపీ నుంచి 20, బీఎస్పీ నుంచి ఆరుగురు, ఏఐఎంఎం నుంచి ఇద్దరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఒకరు, సీపీఐ నుంచి ఆరుగురు, జనసేన నుంచి ఒక్కరు, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 66 మంది బరిలో ఉండగా చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 154 మంది అభ్యర్థుల నామినేషన్లు వేయగా 47 మంది ఉపసంహరించుకోవడంతో 107 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.కాంగ్రెస్ నుంచి 18 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుం చి 18, బీజేపీ నుంచి 18, బీఎస్పీ నుంచి ఒకరు, సీపీఎం నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఐదుగురు, సీపీఐ నుంచి ముగ్గురు, జనసేన నుంచి నలుగురు, ఆప్ నుంచి ఒకరు, ఇండిపెండెంట్లు 38 మం ది పోటీలో ఉన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు 193 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసి ఇందులో 80 మంది విత్ డ్రా కాగా 113 మంది పోటీలో ఉన్నారు.ఇందులో కాంగ్రెస్ నుంచి 22 మం ది, బీఆర్ఎస్ నుంచి 15, బీజేపీ నుంచి 22, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఇద్దరు, ఏఐఎఫ్బీ నుంచి నలుగురు, సీపీఐ నుంచి ఏడుగురు, జనసేన నుంచి నలుగురు, ఇండిపెండెంట్లు 35 మంది అభ్యర్థులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు వంద మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఇందులో 40 మంది ఉపసంహరించుకోవడంతో 60 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు.కాంగ్రె స్ నుంచి 15 మంది, బీఆర్ఎస్ నుంచి 14, బీజేపీ నుంచి 14, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఒకరు, జనసేన నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

# కాంగ్రెస్ పాలనకు రిఫరెండం...




**హైదరాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అగ్రనేతలను రంగంలోకి దించగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం స్థానిక నేతలకే బాధ్యత వదిలేసింది. తెలంగాణలోని 123 మున్సిపల్ , 7 కార్పొరేషన్లకు జరుగుతున్న ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ తన పాలనకు ఒక రెఫరెండంగా భావిస్తోంది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల్లో పర్యటిస్తూ ప్రచారాన్ని హోరెత్తించాలని నిర్ణయించారు. పట్టణ ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాల జల్లు కురిపిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్నారు. కేడర్‌లో ఉత్సాహం నింపేలా ప్రతి మున్సిపాలిటీకి మంత్రులను ఇన్-ఛార్జులుగా నియమించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. బీజేపీ సైతం ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ అధ్యక్షుడు స్వయంగా ప్రచారానికి వస్తుండటమే కాకుండా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి వారు గల్లీ గల్లీ తిరుగుతున్నారు. వీటికి అదనంగా, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల పాటు తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనుండటం ఆ పార్టీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. జనసేన మద్దతుతో సెటిలర్ల ఓట్లను, యువత ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టాలన్నది బీజేపీ వ్యూహం. ఇంతటి భారీ యంత్రాంగాన్ని దింపడం ద్వారా రాష్ట్రంలో తామే ప్రత్యామ్నాయం అనే సంకేతాన్ని ఆ పార్టీ పంపిస్తోంది.ఈ హడావుడి మధ్య బీఆర్ఎస్ తీరు రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. గతంలో ప్రతి చిన్న ఎన్నికనూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఈసారి ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కేవలం ప్రెస్ మీట్లకే పరిమితమవుతూ, క్షేత్రస్థాయి ప్రచార బాధ్యతలను స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్-ఛార్జులకే వదిలేశారు. అభ్యర్థుల ఎంపిక కూడా వారికే ఇచ్చారు. దీనివల్ల పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన స్తబ్దత నెలకొంది. బీఆర్ఎస్ ఈ ఎన్నికలను లైట్ తీసుకోవడం వెనుక లోతైన రాజకీయ కారణాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఎన్నికల్లో ఫలితాలు తారుమారైతే, ఆ ఓటమి బాధ్యతను తమపై వేసుకోకుండా తప్పించుకోవడానికే అగ్రనేతలు దూరంగా ఉంటున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించడం ద్వారా.. ఫలితాలు బాగుంటే పార్టీ పుంజుకుందన్న ప్రచారం, తేడా వస్తే స్థానిక నేతల వైఫల్యంగా చూపించే వీలుంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఇది కార్యకర్తలను నిరుత్సాహానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, బీజేపీ తన బలాన్ని నిరూపించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతుంటే.. బీఆర్ఎస్ మాత్రం డిఫెన్సివ్ మోడ్‌లో కనిపిస్తోంది.

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ

## రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పుడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భ్‌లతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్యకృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే



సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్, రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.

# శ్రీచిదంబరం గారు.. ఓ మంచి కథ

వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్‌రత్నం దర్శకుడు. చింతా వినీషారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మాతలు. ఫిబ్రవరి 6న వంశీ నందిపాటి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ వేడుకకు నటి, నిర్మాత నిహారిక హాజరయ్యారు. మనసులోతుల్లో నుంచి పుట్టిన కథలే గొప్పవి అని ఆమె అన్నారు. ఇలాంటి కథలకు తప్పకుండా ఆదరణ లభిస్తుందని అన్నారు.







# 16 ఏళ్ల లోపు వారిని సోషల్ మీడియాకు దూరం చేయాలి

## అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై సోనూసూద్ ఆందోళన

సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువతను, చిన్నారులను పెను ప్రమాదంలోకి నెడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఆన్‌లైన్ గేమింగ్ కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ తీవ్రంగా స్పందించారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలని గతంలోనే కోరిన ఆయన.. ఈ తాజా ఘటన నేపథ్యంలో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.'ఘజియాబాద్‌లో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. వారు హింసకో, పేదరికానికో బలవ్వలేదు.. ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ వ్యసనం సృష్టించిన కనిపించని ఒత్తిడికి బలైపోయారు.

నేను మళ్ళీ చెబుతున్నాను.. చదువు కోసం తప్ప, మిగతా అన్ని విషయాల్లో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌లను నిషేధించాలి. బాల్యానికి కావాల్సింది సరైన మార్గదర్శకత్వం, ప్రేమ.. అంతే కానీ అల్గారిథమ్స్, స్క్రీన్లు కాదు. ఇది ఎవరినో నిందించడం కోసం కాదు, మన పిల్లలను కాపాడుకోవడం కోసం చేస్తున్న విజ్ఞప్తి. ఈ ఘటనను మరో వార్తగా చూసి మర్చిపోవద్దు.. ఇప్పుడైనా స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది'. అంటూ సోనుసూద్ రాసుకోచ్చాడు.

# బన్సాలీ మూవీ.. దో దీవానే షెహర్ మే'

బాలీవుడ్ స్టార్ నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సిద్దాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'దో దీవానే షెహర్ మే'. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రయూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అరేంజ్డ్ మ్యారేజ్ సెటప్‌లో కలిసిన ఇద్దరు వ్యక్తులు (శశాంక్ మరియు రోష్ని) మధ్య చిగురించిన ప్రేమ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. శశాంక్ (సిద్దాంత్) తన ఉచ్చారణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రోష్ని (మృణాల్) తన అందం విషయంలో బాధపడుతూ ఉంటుంది. ఇద్దరు అసంపూర్ణమైన వ్యక్తులు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకున్నారనేదే ఈ సినిమా. నేటి తరం యువత ప్రస్తుతం ఎదుర్కొంటున్న అభద్రతా భావం, ఒత్తిడి, నిజమైన ప్రేమ వెతుకులాటను ప్రతిబింబించేలా ఈ సినిమాను దర్శకుడు రవి ఉద్యవార్ తెరకెక్కించాడు. తెలుగులో 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌కు పరిచయం అవుతుండటం విశేషం. భన్సాలీ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఇలా అరుణ్, జాయ్ సేన్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.




# మరో జన్మంటూ ఉటే.. దరశకుడిగా పుట్టను: గుణశేఖర్

బలమైన కథలు, భారీ సెట్స్‌లకు పెట్టింది పేరు దర్శకుడు గుణశేఖర్. 'బాల రామాయణం' 'చూడాలని ఉంది', 'ఒక్కడు'లాంటి సినిమాలతో సత్తా చాటిన ఆయన ఇప్పుడు ఈతరం కథతో 'యుఫోరియా' ను తెరకెక్కించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా 'మరో జన్మంటూ ఉంటే దర్శకుడిగా పుట్టను' అని ఇటీవల వ్యాఖ్యానించారు. 'డైరెక్టర్‌గా ప్రతిభ చాటిన మీరు అలా ఎందుకు అనాల్సి వచ్చింది? ట్రోలింగ్ కారణమా?' అని గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ విలేకరి ప్రశ్నించగా.. గుణశేఖర్ సమాధానమిచ్చారు.ట్రోలింగ్ సమస్య కాదు. అది ఎప్పుడూ ఉంటుంది. ఓ దర్శకుడి ఒత్తిడి గురించి చెబుతూ ఆ మాట అన్నాను. డైరెక్టర్ సీటులో కూర్చున్న ఎవరికైనా స్ట్రెస్ తప్పదు. ఏ ఉద్యోగంలోనైనా తృప్తి ఉంటుందిగానీ దర్శకులకు ఉండదు. తృప్తి ఉంటేనే కంటినిండా నిద్రపడుతుంది. అలాంటి నిద్రను 1992లో వదిలేసిన నేను ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నా. మళ్లీ హాయిగా వచ్చే జన్మలోనే నిద్రపోవాలన్న ఉద్దేశంతో డైరెక్టర్‌గా పుట్టను అని అన్నాను' అని వివరణ ఇచ్చారు. భూమిక, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. తాజా ప్రెస్‌మీట్‌లో భూమిక, గుణశేఖర్ కుమార్తె, నిర్మాత నీలిమ గుణ తదితరులు పాల్గొన్నారు. విలేకరులతో 'యుఫోరియా' టీమ్ పంచుకున్న విశేషాలివీ.. హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను యథాతథంగా తెరపైకి తీసుకొచ్చారన్న టాక్ వినిపిస్తోంది. ముందుగా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీయాలని నిర్ణయించుకున్నా. కానీ, కథ రాయడం మొదలుపెట్టాక అన్ని నగరాల్లోనూ, విదేశాల్లోనూ అలాంటి ఘటనలు జరిగాయి. ఈ సినిమాలోని సీన్స్ వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలను గుర్తుచేస్తాయన్నారు.



# వెండితెర ప్రతిభకు గౌరవం

## ఘనంగా 'విజేత అవార్డ్స్ 2026' వేడుక






**హైదరాబాద్ (ఫిల్మ్ నగర్) వెలుతురు ఫిబ్రవరి 05:** వెండితెరతో పాటు వివిధ రంగాల్లో అలుపెరగని కృషి చేస్తున్న ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అని పలువురు ప్రముఖులు అన్నారు. ప్రముఖ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బుస్సా బాలరాజు సారథ్యంలో నడుస్తున్న 'బుస్సా ఫిల్మీ ఫోకస్' ఈ-పేపర్ తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'విజేత అవార్డ్స్ 2026' కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ల్యాబ్లో ఘనంగా నిర్వహించారు. అతిరథ మహారథుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ నటులు బాబు మోహన్, కాదంబరి కిరణ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సి. పార్థసారథి, ప్రముఖ దర్శకులు ఎన్. శంకర్, బాబ్జీ, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. అలాగే నిర్మాతనటుడు లైన్ సాయి వెంకట్, నిర్మాత డాక్టర్ వేదాల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త చకిలం స్వప్న శ్రీనివాస్ తదితరులు కార్యక్రమానికి హాజరై వేడుకకు శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూడ 25 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో వివిధ విభాగాల్లో పనిచేసిన అనుభవంతో బుస్సా బాలరాజు ప్రతిభావంతులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ అవార్డులను నెలకొల్పడం అభినందనీయమని కొనియాడారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సత్కరించడం పరిశ్రమకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలకు అవార్డులను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పొదిలి వెంకటేష్ (కడప), మాధురి తమ గీతాలాపనతో సభికులను మైమరిపించగా, యాంకర్ నేహా మౌనిక వాక్చాతుర్యంతో కార్యక్రమానికి నిండుదనాన్ని తీసుకువచ్చారు. ఈ వేడుకకు నిర్మాత గుర్రపు విజయ్ కుమార్, దర్శకుడు శ్రీనివాస్ నేదునూరి, వంశీ టీవీ ఎండీ వంశీకృష్ణతో పాటు ప్రొడక్షన్ విభాగానికి చెందిన మధు, రామకృష్ణ, వినోద్ బృందం సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ బుస్సా బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి ఓటిటిలోకి రాజాసాహెబ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్-కామెడీ మూవీ 'ది రాజాసాబ్' ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్స్‌టెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి అల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.



# కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల



**అనంతపురం, ఫిబ్రవరి5( వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను ఘనంగా సన్మానించారు. తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు శ్రీసిటీ ఉద్యోగుల మృతి

**సూళ్లూరుపేట,ఫిబ్రవరి5( వెలుతురు:**
సూళ్లూరుపేట హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ శ్రీసిటీ ఉద్యోగులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు శ్రీసిటీ ప్రైమరీ ఎలక్ట్రికల్ పరిశ్రమలో పనిచేసే తమిళనాడుకు చెందిన రాజశేఖర్ (33), సూళ్లూరుపేట గాండ్లవీధికి చెందిన గోపిశెట్టి శ్రావణి (31) విధి నిర్వహణ ముగించుకుని మోటారు సైకిల్‌పై వస్తుండగా హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై సూళ్లూరుపేటకు వచ్చేందుకు తిరుగుతుండగా అదేవైపు వస్తున్న కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వివాహిత శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలై ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రాజశేఖర్‌ను హైవే మొబైల్ వాహనం ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తమిళనాడు ఆరణి ధర్మారంకు చెందిన రాజశేఖర్ సూళ్లూరుపేటలోనే అద్దె ఇంట్లో ఉంటూ రోజూ శ్రీసిటీకి వెళ్లేవాడు. సూళ్లూరుపేటకు చెందిన శ్రావణి కూడా అదే పరిశ్రమలో పనిచేస్తుంది. మంగళవారం నైట్ షిఫ్ట్ కావడంతో డ్యూటీకి వెళ్లింది. డ్యూటీ ముగించుకుని రాజశేఖర్‌తో కలిసి మోటారు సైకిల్‌పై వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. మరో 3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనగా ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. శ్రావణికి భర్త, ఇద్దరూ ఆడ పిల్లలు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పోగొట్టుకున్న బ్యాగ్‌ను దొరకబట్టిన పోలీసులు

## పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ

**హైదరాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో ఆమె తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నారు. బ్యాగులో మొబైల్ ఫోన్ ఉండడంతో ఎవరైనా యూపీఐ ద్వారా అకౌంట్‌లోని నగదు విత్ డ్రా చేస్తారేమో అని ఆందోళన చెందారు. ఇదే విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే తన బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. అయితే బ్యాగ్ లోని మొబైల్ ఫోన్ తో సహా.. తన అకౌంట్‌లో నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు:**
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఎ÷-లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# రీల్స్ మోజులో బైక్ విన్యాసాలు

## అదుపుతప్పి పడడంతో యువకుడు మృతి

**కడప,ఫిబ్రవరి5( వెలుతురు:**
రీల్స్ మోజులో పడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కడపలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ముబారక్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. గతరాత్రి అతడు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై రీల్స్ చేస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాడు. ద్విచక్ర వాహనాన్ని పైకి లేపుతూ విన్యాసాలు చేశారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. ఈ ఘటనలో ముబారక్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప నగరంలో రీల్స్ మోజులో పడి చాలామంది బైక్‌లపై స్టంట్స్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎయిడ్స్ మరణాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
లుగు రాష్ట్రాల్లో హెచ్‌ఐవీ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గతంలో కేసులు తగ్గినా.. ఇటీవలికాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో మరణాలు పెరుగుతున్నాయి. కేంద్రం ప్రకారం, 2020?24 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో 32,642 మంది, తెలంగాణలో 11,498 మంది హెచ్‌ఐవీతో మరణించారు. మొత్తం 44,140 మరణాలు రికార్డు అయ్యాయి.ఏపీలో హెచ్‌ఐవీ మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో టెస్టింగ్, చికిత్స సౌకర్యాల కొరత, అవగాహన లోపం కారణంగా వ్యాధి బాధితులు మరణిస్తున్నారు. రాష్ట్ర వైద్య శాఖ ఈ ట్రెండ్‌ను అరికట్టే చర్యలు చేపట్టాలి.తెలంగాణలో 11,498 మరణాలు రికార్డయ్యాయి. నగరాల్లో ఏఆర్‌టి సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, గ్రామాల్లో వ్యాప్తి, టెస్టింగ్ లోపాలు సమస్య. యువతలో వ్యాప్తి పెరుగుతోంది. వైరస్ గుర్తింపులో జాప్యం కారణంగా మరణాలు జరుగుతున్నాయి. వైద్య సేవల ఆలస్యం, స్టిగ్మా, టెస్టింగ్‌లో భయం మరణాలకు దారితీస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయిహెచ్‌ఐవీ మరణాలు రెండు రాష్ట్రాల వైద్య వ్యవస్థల్లో లోపాలను సూచిస్తున్నాయి. ఉచిత టెస్టింగ్, ఏఆర్‌టీ మందులు, అవగాహన కార్యక్రమాలు పెంచాలి. యువతపై దృష్టి పెట్టి, స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తే మరణాలు తగ్గుతాయి. కేంద్ర, రాష్ట్రాలు కలిసి చర్యలు తీసుకోవాలి.

# గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

**- సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది**
**- ఉదయం అంతా బయటకు వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం**



**హైదరాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ౣ÷ర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

# గ్రూప్-1 తీర్పుతో ఊరట

**- అభ్యర్థులకు సీఎం అభినందన**



**హైదరాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# డ్వాక్రా మహిళల ఆందోళన

**పల్నాడు ఫిబ్రవరి5( వెలుతురు:**
నరసరావుపేట స్టేడియం ఎదుట డ్వాక్రా మహిళలు ఆందోళనకు దిగారు. నరసరావుపేటకి చెందిన ఆర్ పి చల్లా కొటేశ్వరి మోసం చేసిందని చెబుతున్నారు. తమకు చెప్పకుండా తమ బ్యాంకు ఖాతాలో ఉన్న 32 లక్షల పొదుపు సొమ్ముని డ్రా చేసిందని మహిళలు ఆరోపణ. పోలీసులు,బ్యాంకు అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటున్నారు. మొత్తం 120 మంది డ్వాక్రా మహిళలు కట్టిన డబ్బులు సొంతానికి కోటేశ్వరి వాడుకుంది. ఇప్పుడు డబ్బులు చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని డ్వాక్రా బాధితులు చెబుతున్నారు. న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మహిళలు ఆందోళనతో సత్తెనపల్లి నుంచి నరసరావుపేటకి కొద్దిసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి.

# రెండో దశ మెట్రో పై బిగ్ అప్ డేట్

**హైదరాబాద్, ఫిబ్రవరి5( వెలుతురు:**
హైదరాబాద్ నగరవాసులకు మెట్రో గుడ్‌న్యూస్ చెప్పింది. రెండో విడత విస్తరణకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొత్తం ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు మార్గాలను నిర్మించనున్నారు. నాగోల్-శంషాబాద్.. రాయదుర్గం-నియోపోలిస్.. ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట.. మియాపూర్-పటాన్‌చెరు.. ఎల్బీ నగర్-హయత్ నగర్ మార్గాల్లో మెట్రో అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టుకు రూ.24,269 కోట్ల అంచనా వ్యయం అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా.. దాని వల్ల పెరుగుతున్న ట్రాఫిక్‌ను పెరగకుండా ఉంచేందుకు ఈ మెట్రో రెండో దశ విస్తరణ చాలా కీలకం కానుంది.హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై బిగ్ అప్‌డేట్ వచ్చింది. మెట్రో విస్తరణలో భాగంగా రెండో దశలో మొత్తం 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గం నిర్మించనున్నారు. హైదరాబాద్ నగరవాసులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతోపాటు.. నగరంలోని మరిన్ని ప్రాంతాలకు మెట్రో రైలును విస్తరించేందుకు ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మెట్రో విస్తరణ జరిగితే.. లక్షలాది మంది నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. మెట్రో ఫేజ్-2కు సంబంధించి హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ తాజాగా ఒక ప్రకటనను రిలీజ్ చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.24,269 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2లో భాగంగా కొత్తగా మరో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాలు ఏర్పాటు కానున్నాయి. ఇక ఈ మెట్రో ఫేజ్-2 నిర్మాణానికి ఇప్పటికే తెలంగాణ సర్కార్.. పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన రిపోర్ట్‌ను కూడా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇక ఈ మెట్రో ఫేజ్-2 నిర్మాణం కోసం కావాల్సిన 2787 ఎకరాల భూమిని సేకరించేందుకు ఈ ఏడాది జనవరిలోనే రాష్ట్ర మంత్రివర్గం భారీగా నిధులు




కూడా మంజూరు చేసింది.

**నాగోల్-శంషాబాద్ కారిడార్**

మరోవైపు.. ఈ రెండో దశలో 5 కొత్త కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. నాగోల్ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కిలోమీటర్ల మేర కొత్తగా మెట్రో రైలు పరుగులు తీయనుంది. ఈ మార్గంలో 24 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులు.. రోడ్లపై ఉండే ట్రాఫిక్ భయం లేకుండా మెట్రోలోనే ఎయిర్‌పోర్టుకు చేరుకునే అవకాశం ఉంటుంది. ఈ నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో ఎక్కువ భాగం ఎలివేటెడ్ మార్గాన్నే నిర్మించనుండగా.. కొంత భాగం భూగర్భంలో 1.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు.

**రాయదుర్గం-కోకాపేట్ నియోపోలిస్ కారిడార్**

మరోవైపు.. రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపోలిస్ వరకు మరో కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 11.6 కిలోమీటర్ల ఈ మార్గంలో మొత్తం 8 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ రాయదుర్గం- కోకాపేట్ నియోపోలిస్ కారిడార్ నిర్మాణం పూర్తి అయితే.. ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి భారీ ఉపశమనం కలగనుంది. ఈ ప్రాంతాల్లో ఆఫీసులు ఉన్నవారికి.. మెట్రో అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది.

**ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట కారిడార్**

ఇక మరో కారిడార్‌లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ చేయనున్నారు. 7.5 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ మార్గంలో 6 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి. ఈ మార్గం పూర్తి అయితే పాతబస్తీలో ఉన్న ప్రాంతాలకు కూడా మెరుగైన మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది.

**మియాపూర్-పటాన్‌చెరు కారిడార్**

వీటితోపాటు.. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మరో కారిడార్‌ను విస్తరించనున్నారు. 13.4 కిలోమీటర్ల మేర ఉండే ఈ కారిడార్‌లో 10 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ముంబై హైవేపై ఇప్పటికే ఉన్న నాగోల్-మియాపూర్ రెడ్ లైన్ మార్గాన్ని మరింత దూరం విస్తరించనున్నారు.

**ఎల్‌బీ నగర్-హయత్‌నగర్ కారిడార్**

ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు రెండో దశ మెట్రో విస్తరణలో భాగంగా మరో కారిడార్ అందుబాటులోకి రానున్నాయి. 7.1 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ కారిడార్‌లో 6 స్టేషన్లను నిర్మించనున్నారు. మియాపూర్-ఎల్బీ నగర్ రెడ్ లైన్ మార్గాన్ని మరింత విస్తరించి.. విజయవాడ హైవేపై ఈ ఎల్బీనగర్-హయత్‌నగర్ కారిడార్ ఏర్పాటు కానుంది. ఈ 5 కారిడార్లలో మెట్రో అందుబాటులోకి వస్తే.. రోడ్లపై వాహనాల రద్దీ భారీగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెట్రో రెండో దశ ప్రాజెక్టు పూర్తయి.. హైదరాబాద్ శివార్ల వరకు కూడా కనెక్టివిటీ జరిగితే.. ఆయా ప్రాంతాల్లో నివసించే మధ్యతరగతి ఉద్యోగులకు భారీగా ప్రయోజనం కలగనుంది.

# లాభాల్లోకి వైజాగ్ స్టీల్ ప్లాంట్

**విశాఖపట్టణం, ఫిబ్రవరి5( వెలుతురు:**
విశాఖ ఉక్కు మళ్లీ లాభాల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అందించిన ఊతం విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల దిశగా పయనింప చేసేందుకు దోహదపడింది. ఏడాదిన్నరలో అనూహ్య ప్రగతి సాధించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ 2026 జనవరిలో యాభై నాలుగు కోట్ల లాభాన్ని ఆర్జించింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిరంతరం అందిన సహకారంతో గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి బయటపడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తుతం రోజుకు 19,401 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేస్తోందని ఆ ప్లాంట్ సీఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. 2024-25 రెండో త్రైమాసికంలో రోజుకు కేవలం 9,215 టన్నుల హాట్ మెటల్ ను మాత్రమే ఉత్పత్తి చేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పూర్తిగా పని చేస్తుండటంతో ఉత్పత్తి భారీగా పెరిగిందని అధికారులు సీఎంకు తెలియచేశారు. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్ లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుందని తెలిపారు. గత ఏడాది 45 శాతం మాత్రమే ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయగలిగామని అన్నారు. పన్నులు, విద్యుత్ బకాయిలు, నీటి సరఫరా లాంటి వేర్వేరు అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఆర్థికంగా నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల దశకు చేరుకుందని వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.11,440 కోట్ల సాయంతో స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుని మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. 2026 జనవరిలో రూ.54 కోట్లు లాభాన్ని ఆర్జించగలిగామని తెలియచేశారు. ప్రస్తుతం ఆర్‌ఐఎన్‌ఎల్ కు క్రెడిట్ రేటింగ్ కూడా పెరిగినట్టు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లోనూ నూతన విధానాలను ప్రవేశపెట్టి స్టీల్ ప్లాంట్ ను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. కార్మికుల, ఉద్యోగులు, అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఈ విజయం సాధ్యం అయ్యింది అన్నారు. విశాఖ స్టీల్ అంటే ప్రసిద్ధి అని దానిని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వంతో పాటు ఉద్యోగులు కూడా తీసుకోవాలని సూచించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com